PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్‌ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 85 | 10 శుక్రవారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## వైసిపి పాలనతో ప్రజలకు తప్పని ఇక్కట్లు

ల్యాండ్ టైటిలింగ్
యాక్ట్‌తో భయాందోళనలు

అధికారంలోకి రాగానే దాన్ని రద్దు చేశాం

దళారులతో పనిలేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు

కులమత విద్వేషాలు రగిలించే వారిపట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే

బనగానిపల్లె సభలో సిఎం
చంద్రబాబు నాయుడు

02



## ట్రంప్ మెడకు లైంగిక వేధింపుల కేసు

దోషిగా తేల్చిన అమెరికా ఫెడరల్ కోర్టు

కాలమిస్టు జీన్ క్యారల్‌కు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశం

**వాషింగ్టన్,జూలై9ప్రజా సీమ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరో న్యాయపరమైన ఎదురుదెబ్బ తగిలింది. లైంగిక వేధిపుల కేసులో ట్రంప్‌ను అమెరికా ఫెడరల్ కోర్టు దోషిగా తేల్చింది. రచయిత్రి, మాజీ కాలమిస్టు జీన్ క్యారల్‌కు 5 మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే దాదాపు రూ.47 కోట్లు చెల్లించాలని అమెరికా ఫెడరల్ కోర్టు ఆదేశించింది.

మిగతా 2లో...

## స్థిరంగా బంగారం ధరలు

**హైదరాబాద్,జూలై9ప్రజా సీమ :**

అంతర్జాతీయ భౌగోళిక కారణాల నేపథ్యంలో బంగారం ధరలు క్రమంగా తగ్గుదల నమోదు చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,43,120గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,31,190గా ఉంది.మరోవైపు వెండి ధరల్లో కూడా స్వల్ప తగ్గుదల నమోదైంది. కిలోకు వంద రూపాయల మేర తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడల్లో కిలో వెండి ధర రూ.2,44,900గా ఉంది.



# ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం

2027 మార్చికి 72 లక్షల
పట్టాదారు పాస్ పుస్తకాలు

వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్
యాక్ట్ నల్లచట్టమే

పాస్ పుస్తకాలు, సర్వేరాళ్లపై ఫోటోల పిచ్చిని
రాజముద్రతో తుడిచేశాం

పురాణాల్ని దూషించి, పాకిస్తాన్‌ను
సమర్థించిన రావణ్‌కు వైసీపీ ఆర్థిక సాయం

-బనగానపల్లె మీ భూమి మీహక్కు
బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు




**బనగానపల్లె, జూలై 09 ప్రజా సీమ :**

ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం ఉండేలా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు.

మిగతా 2లో...

## జ్ఞానేశ్వరి కోసం ముమ్మర గాలింపు
## కొండప్రాంతంలో మళ్లీ ముమ్మరంగా తనిఖీ

**కాకినాడ,జూలై9ప్రజా సీమ :**

కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్ అగ్రహారం గ్రామానికి చెందిన చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యమైన కేసులో మరోసారి గాలింపు చర్యలు వేగవంతమయ్యాయి. జూన్ 6వ తేదీన అదృశ్యమైన చిన్నారి ఆచూకీ కోసం అధికారులు విస్తృత స్థాయిలో శోధిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారి ఇంటి వెనుక ఉన్న కొండ ప్రాంతంలో మళ్లీ గాలింపు చర్యలు చేపట్టారు. ఆ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉన్న స్థానికుల సహకారంతో అధికారులు శోధిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సీహెచ్ అగ్రహారం గ్రామాన్ని సందర్శించి జ్ఞానేశ్వరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్నారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు. చిన్నారి ఆచూకీ కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, గాలింపు చర్యలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇదే సమయంలో కుటుంబానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## రాజముద్రతో పాసుపుస్తకాలు
## రైతులు అస్తికి పూర్తి చట్టభద్రత

- రైతులు, ప్రజలు ఆస్తి, హక్కులను కాపాడడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం.

- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**ఏలూరు, జూలై 09ప్రజా సీమ :**

ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో గురువారం రైతులో సేవలో "మీ భూమి-మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా అనంతసాగరం, పిన్నమరెడ్డిపల్లె, కనసానపల్లె గ్రామా లకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి రైతులకు పంపిణీ చేశారు.

మిగతా 2లో...



## ఏపిఎస్ఆర్టీసి ని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదు

విద్యుత్ బస్సులతో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు

**అమరావతి, జూలై 9
ప్రజా సీమ :**

ఏపిఎస్ఆర్టీసి ని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదని, విద్యుత్ బస్సులతో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు స్పష్టం చేశారు.

మిగతా 2లో...

## టెకీ రాధాగాయత్రి మృతి కేసులో కీలక పరిణామం

భర్త శ్రీచరణ్‌తో పాటు అత్తమామలకు నోటీసులు

**విశాఖపట్నం,జూలై9ప్రజా సీమ :**

విజయనగరం జిల్లాకు చెందిన టెకీ రాధాగాయత్రి అనుమానాస్పద మృతి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆమె భర్త శ్రీచరణ్‌తో పాటు అతడి తల్లిదండ్రులు దుర్గాప్రసాద్, సీతామహాలక్ష్మిలకు ఉత్తరాఖండ్ పోలీసులు సమన్లు జారీ చేశారు. ఎఫ్‌ఐఆర్ నంబర్ 19/26 సెక్షన్ 103 బీఎన్ఎస్‌గా ఈ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. పుణెలో శ్రీచరణ్ పనిచేస్తున్న కార్యాలయానికి ఆయనకు చెందిన నోటీసులను పంపారు. మరోవైపు ఈ కేసులో విచారణ కొనసాగిస్తున్న మసూరీ సబ్ డివిజినల్ మేజిస్ట్రేట్ రాహుల్ ఆనంద్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఏమైనా చెప్పాలనుకుంటే మౌఖికంగా లేదా రాతపూర్వకంగా తెలపవచ్చని పేర్కొన్నారు. ఈనెల 17లోపు తమ వాంగ్మూలాలను సమర్పించాలని రాహుల్ ఆనంద్ సూచించారు.

## దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

- రైతులకు మరింత వేగవంతమైన సేవలే లక్ష్యం
- సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా రైతులు, రైస్ మిల్లర్ల మధ్య సమన్వయంతో కొనుగోలు
- రానున్న సీజన్‌లో ఎల్ నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన
- రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు
- 11.53 లక్షల మంది రైతులకు 24 గంటల్లో 95 శాతం చెల్లింపులు
- పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ, జులై 9
ప్రజా సీమ :**

రాష్ట్రంలో రైతులకు నమ్మకం, భరోసా కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తోందని ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

మిగతా 2లో...

## పరిహారం ఇవ్వకుండా మత్స్యకారుల కుటుంబాలను వేధించిన వైసీపీ

- గత ప్రభుత్వ పెండింగ్ బకాయిలైన రూ.13.05 కోట్లను అధికారంలోకి రాగానే చెల్లించాం
- వైసీపీ హయాంలో మత్స్యకారులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారు
- విశాఖ తీరంలో గల్లంతైన మత్స్యకారుల కోసం యుద్ధ ప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాం
- రాజకీయ లబ్ధి కోసం మత్స్యకారుల సమస్యలను వాడుకోవడం జగన్‌కు తగదు
- వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

02



## కళాకారుల ఆరోగ్యం, సంక్షేమం కూడా ముఖ్యమే

కళాకారులతో మాట్లాడినప్పుడు వారి ఆరోగ్య సమస్యలు గుర్తించా

అందుకే వారి ఆరోగ్యం కోసం ఉచిత వైద్య చికిత్స ఏర్పాటు చేశా

ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ వెల్లడి

**అమరావతి,జూలై9ప్రజా సీమ :**

సంప్రదాయ కళలను పరిరక్షించడం అంటే వాటిని ప్రోత్సహించడం మాత్రమే కాదని, వాటిని జీవనాధారంగా చేసుకున్న కళాకారుల ఆరోగ్యం, సంక్షేమాన్ని కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవం సందర్భంగా హస్తకళాకారులు,



ప్రజాసీమ

మొదటిపేజీ తరువాయి

# ఏపిఎస్ఆర్టీసి ని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదు

ఏపిఎస్ఆర్టీసి ప్రైవేటీకరణ జరుగుతుందన్న ప్రచారం పూర్తిగా నిరాధారమని, సంస్థ ఆస్తులు, డిపోలు, భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేయబోవడం లేదన్నారు. ఈ విషయంలో ఉద్యోగ సంఘాలతో సంపూర్ణ సంప్రదింపులు కొనసాగిస్తూ అందరికీ ఆమోదయోగ్యమైన విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. ఉద్యోగులు, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా వాస్తవాలను మాత్రమే విశ్వసించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడంపై కొన్ని వర్గాలు, ఉద్యోగ సంఘాలు వ్యక్తం చేస్తున్న సందేహాలు, మీడియాలో వస్తున్న పలు కథనాల నేపథ్యంలో గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికీకరించడం, పర్యావరణ హితంగా తీర్చిదిద్దడం, ప్రయాణికులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టే కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడంలో ప్రైవేటీకరణకు తావు లేదు?రాష్ట్ర ప్రభుత్వం ఏపిఎస్ఆర్టీసీని ప్రైవేటీకరిస్తోందని, డిపోలు లేదా సంస్థకు చెందిన ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తోందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ఏపిఎస్ఆర్టీసీకి చెందిన అన్ని భూములు, డిపోలు, భవనాలు, ఇతర స్థిరాస్తులు యథావిధిగా ఏపిఎస్ఆర్టీసీ యాజమాన్యంలోనే కొనసాగుతాయని తెలిపారు. విద్యుత్ బస్సులను సరఫరా చేసే సంస్థలకు కేవలం ఒప్పంద కాలంలో సేవల నిర్వహణకు అవసరమైన మేరకు మాత్రమే సంస్థ ప్రాంగణాలను వినియోగించుకునే అనుమతి ఇస్తున్నామని, ఎలాంటి లీజు, యాజమాన్య బదిలీ లేదా ఆస్తుల బదిలీ జరగదని స్పష్టం చేశారు.ప్రస్తుతం కూడా 26 శాతం డీజిల్ బస్సులు హైర్ పద్ధతిలోనే?ప్రస్తుతం ఏపిఎస్ఆర్టీసీలో సుమారు 26 శాతం డీజిల్ బస్సులు హైర్ విధానంలో నడుస్తుండగా, మిగిలిన 74 శాతం బస్సులు సంస్థకు చెందినవేనని తెలిపారు. ఇదే విధానంలో విద్యుత్ బస్సులను కూడా హైర్ ప్రాతిపదికన నడపడం జరుగుతుందని వివరించారు.దేశవ్యాప్తంగా అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకం?విద్యుత్ బస్సుల ప్రవేశపెట్టడం రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా రూపొందించిన పథకం కాదని, ఇది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఖ వ-జబిజ వావజిజ ాఞజ్ఞవవవవ లో భాగమని తెలిపారు. దేశవ్యాప్తంగా 5 లక్షలకు పైగా జనాభా ఉన్న పట్టణాలకు సేవలు అందించేందుకు మొత్తం 10,000 విద్యుత్ బస్సులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ పథకంలో భాగంగా 22 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఒకే విధమైన విధానంలో బస్సులు కేటాయించబడుతున్నాయని చెప్పారు.అఖిల ద్వారా దేశవ్యాప్త టెండర్లు?విద్యుత్ బస్సుల కొనుగోలు, సరఫరా కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన అఖిల (అనిలవతీణవజిజవ ఇనివతీఖఎ వావతీతిజవణ ఒతివితిబివట) దేశవ్యాప్తంగా పోటీ టెండర్లు నిర్వహించిందన్నారు. ఈ టెండర్లు ఉతీనిబణ అనిబవి అనినిబతీఙజబి (ఉఅఅ) విధానంలో జరిగాయని, ఇందులో బస్సులను సరఫరా చేసే సంస్థే బస్సులను సమకూర్చుతుందని, నిర్వహణ బాధ్యతతో పాటు డ్రైవర్లను కూడా సంస్థే సమకూర్చుకుంటున్నారు. అయితే బస్సులు నడిచిన కిలోమీటర్ల ఆధారంగా చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా అమలవుతున్న ఏకరీతి విధానమని ఆయన వివరించారు. ఈ ఉఅఅ విధానంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి కిలోమీటరుకు రూ.24 సబ్సిడీ అందజేస్తోందన్నారు. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన తెలిపారు.రాష్ట్రానికి 750 విద్యుత్ బస్సులు?అఖిల నిర్వహించిన జాతీయ స్థాయి పోటీ టెండర్లలో విజేతగా నిలిచిన పినాకిల్ సంస్థ ద్వారా రాష్ట్రంలో 750 విద్యుత్ బస్సులను 11 పట్టణాల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ఇందుకై అవసరమైన చోట కొత్త డిపోలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# రాజముద్రతో పాసుపుస్తకాలు

మొదటిపేజీ తరువాయి

# రైతులు అస్తికి పూర్తి చట్టభద్రత

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రైతులు భూహక్కులకు చట్టబద్ధమైన భరోసాను కల్పించేందుకు కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తోందని, ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ పాసుపుస్తకాలకు భూ యాజమాన్యానికి అధికారిక ధ్రువీకరణగా ఉండటంతో పాటు రైతులకు వివిధ ప్రభుత్వ సేవలు, బ్యాంకు రుణాలు మరియు ఇతర అవసరాలు కోసం సులభంగా వినియోగించుకోవచ్చునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, భూ రికార్డులు నిర్వహణలో పారదర్శకత, విశ్వసనీయతను మరింత పెంపొందించేందుకు పలు సంస్కరణలు అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సరిచూసుకుని అవసరమైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు పి.యన్.వి.ప్రసాదు, వివిధ శాఖలు అధికారులు, ఏయంసి ఛైర్మన్ కుంపటి అరుణ, రెవిన్యూ, అగ్రికల్చర్ మార్కెటు కమిటీ ఉద్యోగులు, మార్కెటు యార్డు డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కూటమి నాయకులు రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# పరిహారం ఇవ్వకుండా మత్స్యకారుల కుటుంబాలను వేధించిన వైసీపీ

అమరావతి, జూలై 9 ప్రజా సీమ :

మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన 63 మంది మత్స్యకారుల కుటుంబాలకు చెల్లించాల్సిన పరిహారం, ఇతర పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేయకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం చెల్లించి బాధిత కుటుంబాలకు న్యాయం చేసిందని తెలిపారు. అలాంటి పరిస్థితులు సృష్టించిన జగన్ ఇప్పుడు మత్స్యకారుల గురించి మాట్లాడటం, తన సొంత పత్రికలో తప్పుడు రాతలు రాయించడం విడ్డూరంగా ఉందని, విమర్శలు చేసే ముందు తన ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. మత్స్యకారుల సంక్షేమం పేరుతో ప్రచారం చేసుకున్న మాజీ సియం జగన్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న 63 ఎక్స్‌గ్రేషియా క్లెయిమ్‌లకు సంబంధించిన రూ.3.15 కోట్లను 2024 జూలై 8న విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేశామని చెప్పారు. అలాగే ప్రభుత్వం లో పెండింగ్‌లో ఉన్న రూ.9.90 కోట్ల డీజిల్ (ఆయిల్) సబ్సిడీ బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2024 జూన్ నెలలో విడుదల చేసి మత్స్యకారులకు అందించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటూ తగిన న్యాయం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం లాగా ఎటువంటి వైఫల్యాలు లేకుండా వారికి సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఇటీవల విశాఖపట్నం తీరంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన విస్తృత గాలింపు చర్యలు చేపట్టిందన్నారు. భారత కోస్ట్ గార్డ్, భారత నౌకాదళం, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, విశాఖపట్నం పోర్టు అథారిటీతో పాటు సంబంధిత అన్ని సంస్థల సమన్వయంతో నిరంతర గాలింపు కొనసాగించామని తెలిపారు. మత్స్యకారులు గల్లంతైన సమాచారం ప్రభుత్వానికి ఆలస్యంగా అందినప్పటికీ విషయం తెలిసిన వెంటనే యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అత్యవసర చర్యలు ప్రారంభించామని చెప్పారు. అలాగే సాంకేతిక లోపం కారణంగా ఒడిశా తీరానికి సమీపంలో సముద్ర మధ్యలో చిక్కుకుపోయిన 10 మంది ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులను ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించి సురక్షితంగా రక్షించిందని మంత్రి తెలిపారు. ఒడిశా ప్రభుత్వ అధికారులతో నేరుగా సమన్వయం చేసి సంబంధిత యంత్రాంగాన్ని రంగంలోకి దింపడం ద్వారా మత్స్యకారులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చడమే కాకుండా, వారికి అవసరమైన వైద్య సహాయం అందించి అనంతరం క్షేమంగా విశాఖపట్నానికి తరలించామని వెల్లడించారు.

# ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం

మొదటిపేజీ తరువాయి

అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ.. "గడచిన రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందుతోంది. గత పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయి. లక్షల కుటుంబాలు వారి అరాచకానికి బలి అయ్యాయి. నచ్చని వారిని భయపెట్టేందుకు వారి భూముల్ని గత పాలకులు 22ఏ కింద చేర్చారు. వివాదాలు సృష్టించి భూములు లాక్కునేందుకు ప్రయత్నాలు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరిట ఓ నల్ల చట్టాన్ని తెచ్చారు. ప్రజల ఆస్తుల్ని కాజేసేలా భయాందోళనలు సృష్టించారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తేవటమే సమస్యను మరింత జఠిలం చేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నల్ల చట్టాన్ని రద్దు చేశాం. భూ వివాదాల పరిష్కారానికి ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. గత పాలకులు ప్రజల భూమి పత్రాలపైన, సర్వే రాళ్లపైనా ఫోటోలు ముద్రించుకున్నారు. ఆ ఫోటోల పిచ్చిని తుడిచేసేందుకు రాజ ముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేస్తున్నాం. కట్టుదిట్టమైన భద్రతా ఫీచర్లను పెట్టి తప్పులు లేకుండా రైతులు, భూ యజమానులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. ఇదో ఉద్యమంగా, పవిత్రమైన కార్యక్రమంగా చేపట్టి భూ యజమానులకు హక్కులు కల్పిస్తున్నాం. 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70.,605 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేస్తాం. ఏపీని ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. విలేజ్ ఇనామ్ భూములను కూడా 22ఏలో పెట్టేశారు. వీటిని 1971 గ్రామాల్లో రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేశాం. ఆటో మ్యూటేషన్ ద్వారా వారసత్వ ఆస్తుల్ని సంబంధిత వ్యక్తులకు చెందేలా చేస్తున్నాం. తిరుపతి జిల్లా శెట్టిపల్లి, గుంటూరులోని వట్టి చెరుకూరు, చిత్తూరు జిల్లా కంగుందిలో చాలా ఏళ్లుగా ఉన్న భూ వివాదాలను పరిష్కరించాం.డోన్ నియోజకవర్గంలో ఉన్న 2074 ఎకరాల వక్ఫ్ భూముల్ని కూడా 22ఏలో గత పాలకులు పెట్టారు. ఆ భూముల్ని 22ఏ జాబితా నుంచి తొలగించి రైతుల సమస్యల్ని పరిష్కరించాం." అని సీఎం అన్నారు. వారు రాసింది రక్త చరిత్ర- మాది అభివృద్ధి సంకల్పం"రాష్ట్రవ్యాప్తంగా భూసమస్యల్ని పరిష్కరించటంతో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధికి పనిచేస్తున్నాం. రాయలసీమ ముఖ చిత్రాన్ని మారుస్తున్నాం. కడప స్టీల్ ప్లాంట్, హీరో మోటార్స్, అమ్కా డిఫెన్సు ఫైటర్ జెట్ ప్లాంట్ ఏర్పాటు అవుతోంది. డిఫెన్సు, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ తదితర రంగాల్లో ప్రాజెక్టులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. రాయలసీమలో తయారైన ఎన్ ఫీల్డ్ బుల్లెట్ లు దేశమంతా తిరుగుతాయి. రూ.40 వేల కోట్లు ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమ హార్టీ కల్చర్ హబ్ గా మారుతుంది.నగరాలు, పట్టణాల కంటే కడప జిల్లా లింగాల వంటి ప్రాంతాల్లోనే తలసరి ఆదాయం ఎక్కువ ఉంది. నంద్యాలలోనూ హార్టికల్చర్ అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సీజన్ లో 22 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే జలధార కార్యక్రమాన్ని కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాం. నంద్యాల జిల్లాలో 18 కిలోమీటర్ల ఫీడర్ ఛానల్, చెక్ డ్యామ్ లు నిర్మించిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు. వర్షపు నీటిని భూగర్భజలాలుగా మార్చుకుంటే నీటి భద్రత సాధ్యం అవుతుంది. రాయలసీమలో వారు రక్త చరిత్ర రాస్తే మేం అభివృద్ధి సంకల్పం చేస్తున్నాం.



ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించటమే లక్ష్యంగా కూటమి ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది.ప్రజలకు అందిస్తున్న పథకాలు, కార్యక్రమాలు, సేవలపై ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకుని దానికి అనుగుణంగా పనితీరు మెరుగు పర్చుకుంటున్నాం. ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించటమే ప్రభుత్వ లక్ష్యం. బాగా పనిచేసిన అధికారులను అభినందిస్తున్నాను. రాష్ట్రంలో మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తున్నాం. ఎవరు అఘాయిత్యానికి పాల్పడినా అదే వారికి చివరి రోజు అవుతుంది. రాష్ట్రంలో అత్యుత్తమ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసి మెరుగైన విద్య, జీవన ప్రమాణాలు అందించాలని ఆలోచన చేస్తున్నాం." అని సీఎం స్పష్టం చేశారు. హే రామ్ అంటూ రావణుడికి సమర్ధనా?"కుట్రలు కుతంత్రాలతో కులం, మతం, ప్రాంతం, వర్గాలతో సమాజాన్ని విడగొట్టాలని గొడ్డలి పార్టీ ప్రయత్నం చేస్తోంది. గంజాయి బ్యాచ్ ను, బ్లేడ్ బ్యాచ్ లను, రౌడీయిజాన్ని వైసీపీ ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో విధ్వంసం చేస్తోంది. అంతర్వేది రథం దగ్ధం, దుర్గమ్మ గుడిలో వెండి సింహాల చోరీ, రామతీర్థంలో రాముడి విగ్రహం ధ్వంసం చేసినా గత పాలకులు నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గత పాలకులు తిరుపతి వెంకన్న ప్రసాదాన్ని కల్తీ చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీశారు. ఇలాంటి ఘోరాలు చాలా చేశారు. ఇలాంటి వాటిని ప్రక్షాళన చేస్తున్నాం. రెండు రోజుల క్రితం ఆదోనిలో శివాలయంలోని దీపంలో ఓ దుర్మార్గుడు సిగరెట్ వెలిగించి అపచారం చేశాడు. వెంటనే కేసు పెట్టి నిందితుడ్ని అరెస్టు చేశాం. మత విద్వేషాలు రగిలించేలా ఎవరు దుశ్చర్యకు పాల్పడినా కూటమి ప్రభుత్వం క్షమించదు. సామాజిక మాధ్యమాల్లో కొందరు దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. రావణ్ అనే వ్యక్తి పురాణాల్ని దూషిస్తాడు, మన రాముడిని, సీతపై నీచంగా మాట్లాడతాడు. తీవ్రవాదాన్ని , పాకిస్తాన్ ను సమర్థిస్తాడు. అలాంటి వారికి గొడ్డలి పార్టీ ఆర్థిక సాయం అందిస్తుంది. ఎంతటి బరితెగింపు ఇది. ప్రజలు దీనిని గుర్తించాలి. వారి పోకడలు ఏమిటో తెలుసుకోవాలి.

# దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

మొదటిపేజీ తరువాయి

స్థానిక గేట్ వే హోటల్ లో రెండేళ్లలో ధాన్యం సేకరణ ప్రగతి సమీక్ష సమావేశం పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం సేకరణ చేపట్టామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలోనే 74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని మంత్రి వెల్లడించారు. రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, 11.53 లక్షల మంది రైతులకు 95 శాతం చెల్లింపులను 24 గంటల్లోనే వారి ఖాతాల్లో జమ చేయడం చారిత్రక విజయమన్నారు.ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్న 10 శాతం బ్రోకెన్ రైస్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించడం రాష్ట్రానికి లభించిన గొప్ప గుర్తింపని ఆయన అన్నారు. ప్రతి ధాన్యం బస్తాకు క్యూఆర్ కోడ్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం, వాట్సాప్ ద్వారా ధాన్యం నమోదు వంటి సాంకేతిక సంస్కరణలు పారదర్శకతను మరింత పెంచాయని తెలిపారు. గత సీజన్‌లో గన్నీ బ్యాగులు, గోదాములు, రవాణా వంటి అంశాల్లో ఎదురైన సమస్యలను గుర్తించి, ఈ ఖరీఫ్ నుంచి రైతు సేవా కేంద్రాల్లోనే గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచడం, రవాణా ఖర్చులను 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం వంటి కొత్త సంస్కరణలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. తేమ కొలతల్లో ఎలాంటి సందేహాలకు తావులేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఒకే కంపెనీ, ఒకే మోడల్ మాయిశ్చర్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 90 శాతం పని పూర్తైందని, ఖరీఫ్ నాటికి 100 శాతం పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.ఎల్ నినో ప్రభావంతో వరి ఉత్పత్తి తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులను ముందుగానే అప్రమత్తం చేసి, వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తలు, రైతు సంఘాలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

సివిల్ సప్లైస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. కన్నబాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ధాన్యం సేకరణ వ్యవస్థలో పలు కీలక సంస్కరణలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు కీలక భాగస్వాములని, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చామని, రైతులకు సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక విధానాలను అమలు చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం (పబ్లిక్ పర్సెప్షన్) పెరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సూచిక పెరిగేలా కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో మన పనితీరు, పారదర్శకత, సేవా నిబద్ధతే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తాయని, అదే మన పనితీరుకు నిజమైన నిదర్శనమని కన్నబాబు పేర్కొన్నారు. సివిల్ సప్లైస్ కమిషనర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ.. దేశంలోనే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ధాన్యం సేకరణ జరిపిందని రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ధాన్యం సేకరణను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తోందని సివిల్ సప్లైస్ కమిషనర్ ఢిల్లీ రావు తెలిపారు. 2023?24తో పోలిస్తే ధాన్యం సేకరణ 74 శాతం పెరిగి, మొత్తం 74 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందన్నారు. ఖరీఫ్‌లో 63 శాతం, రబీలో 100 శాతం వృద్ధి నమోదైందని చెప్పారు. ఈ విజయానికి అధికారులు, జిల్లా యంత్రాంగం, రైస్ మిల్లర్లు, రవాణా సిబ్బంది సమష్టి కృషే కారణమని ఆయన అభినందించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు, సకాలంలో సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రానున్న ఖరీఫ్, రబీ సీజన్లలో మరింత సమర్థవంతంగా ధాన్యం సేకరణ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఢిల్లీ రావు పేర్కొన్నారు.ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్ (రీజినల్ ఆఫీస్ ఏపీ) విజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం సేకరణలో అమలు చేస్తున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. మెరుగైన వరి పథకం అమలులో రాష్ట్రం ముందంజలో ఉందని, 10 వేల మెట్రిక్ టన్నుల పైలట్ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ధాన్యం బస్తాలకు క్యూఆర్ కోడ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని, ఇతర రాష్ట్రాలు కూడా ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయని చెప్పారు. ఈ విజయానికి రాష్ట్ర ప్రభుత్వం, సివిల్ సప్లైస్ శాఖ అధికారులు, ఎఫ్‌సీఐ, రైస్ మిల్లర్లు సమష్టిగా కృషి చేశారని యాదవ్ అభినందించారు.కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేకంగా రైతులతో ఇంటరాక్ట్ అయ్యారు.. ప్రొక్యూర్మెంట్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దృష్టికి రైతులు తీసుకొచ్చారు. బ్యాంకర్ల విషయం లో ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టి లో పెట్టి పరిష్కరిస్తామని, రైతులు చెప్పిన విషయాలు పరిగణలోకి తీసుకుంటామని మంత్రి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# కళాకారుల ఆరోగ్యం, సంక్షేమం కూడా ముఖ్యమే

చేనేత కార్మికులతో మాట్లాడిన సమయంలో వారు ఎదుర్కొంటున్న వృత్తి సంబంధిత ఆరోగ్య సమస్యలు తన దృష్టికి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. హస్తకళా మహోత్సవం సందర్భంగా హస్తకళాకారులు, చేనేత కార్మికులతో ఆత్మీయంగా మమేకమయ్యే అవకాశం లభించిందన్నారు. వారి అసాధారణ నైపుణ్యం, అపారమైన ఓర్పు, వృత్తిపట్ల ఉన్న అంకితభావం ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. ఏళ్ల తరబడి కష్టపడి పనిచేస్తున్న కళాకారులు వెన్ను, మెడ, కీళ్ల నొప్పులు, కంటి సమస్యలు, శ్వాస సంబంధిత ఇబ్బందులు వంటి అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తమ చేతుల మీద మోస్తున్న కళాకారుల ఆరోగ్యాన్ని కాపాడటం కూటమి ప్రభుత్వ బాధ్యత అని బలంగా విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

## వైసిపి పాలనతో ప్రజలకు తప్పని ఇక్కట్లు

నంద్యాల,జూలై9ప్రజా సీమ :

గత వైసిపి పాలకుల నిర్ణయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని సీఎం చంద్రబాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్.. ప్రజల్లో భయాందోళనలు సృష్టించిందని విమర్శించారు. మాట వినని వారి భూములను 22ఏ జాబితాలో చేర్చారని వ్యాఖ్యానించారు. బనగానపల్లెలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆస్తిపై ప్రజలకే హక్కు ఉండాలని స్పష్టం చేసిన సీఎం.. భూమి ప్రజలదైతే పట్టా పుస్తకాలపై, భూమి సరిహద్దు రాళ్లపై గత ప్రభుత్వం తమ ఫొటోలు, పేర్లు ముద్రించడం సరైంది

మొదటిపేజీ తరువాయి

# మరోమారు కలవర పెడుతున్న కోవిడ్ రాజంపేటకు చెందిన వ్యక్తి కోవిడ్‌తో మృతి అప్రమత్తం అయిన వైద్యారోగ్య శాఖ

తిరుపతి,జూలై9ప్రజా సీమ :

కోవిడ్ మరోమారు కలవర పెడుతోంది. కడప జిల్లా రాజంపేటకు చెందిన ఒక వ్యక్తి(52) కొవిడ్ కారణంగా చనిపోవడంతో వైద్యశాఖ అప్రమత్తమైంది. అన్ని జిల్లాల్లో ఆరా తీయగా కడప, తిరుపతి జిల్లాల్లో 5 కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదైనట్టు గుర్తించింది. దీంతో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (డీఎంఈ) రాష్ట్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు లేఖలు రాశారు. కొవిడ్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్న ఐసోలేషన్ బెడ్లు, ఐసీయూ పడకలు, ఆక్సిజన్ సౌకర్యం, వెంటిలేటర్లు, మందులు, ర్యాపిడ్ కిట్లు, అంబులెన్స్ వంటి వైద్య సిబ్బంది వివరాలతో నివేదిక పంపాలని ఆదేశించారు. ఇటీవల నమోదైన కేసుల నేపథ్యంలో అవసరమైతే వెంటనే చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులకు సూచించినట్టు సమాచారం.కడప జిల్లా రాజంపేటకు చెందిన ఒక వ్యక్తి (52) తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ గత నెల 24న వేలూరు సీఎంసీలో చికిత్స నిమిత్తం చేరారు. నిమోనియా వ్యాధిని గుర్తించారు. అనుమానంతో కొవిడ్ పరీక్ష చేయగా 26వ తేది పాజిటివ్ వచ్చింది. చికిత్స పొందుతూ 28న మృతిచెందడంతో వైద్యశాఖ అప్రమత్త మైంది. కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదైన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని డీఎంఈ ఆదేశిచ్చారు. రుయాలో కొవిడ్ ఐసోలేషన్ వార్డు ఏర్పాటుచేశాం. కొవిడ్ టెస్ట్ కిట్లు, సిబ్బంది, అవసరమైన మందులతో సిద్ధంగా ఉన్నాం. రుయాలో ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదుకాలేదు. ప్రస్తుతం నమోదైన కేసుల్లో తీవ్రమైన లక్షణాలు లేవని, అయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని భావిస్తున్నాం. కరోనాతో గతంలో లాగా భయపడాల్సిన పనిలేదు. వాతావరణంలో మార్పుల కారణంగా రోగనిరోధక శక్తి తగ్గినవారు అశ్రద్ధ చేయకూడదు. జ్వరం, దగ్గు, గొంతునొప్పి వంటి లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. వృద్ధులు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

# బీటీ కళాశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- పి.కె.ఎం ఉడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

స్థానిక చారిత్రాత్మక బి.టి.కళాశాలను గురువారం పలమనేరు,కుప్పం,మదనపల్లె పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సందర్శించారు.ఆయన కళాశాలలోని విద్యార్థులను,అధ్యాపకులను కలుసుకొని కళాశాల అభివృద్ధికి చేయాల్సిన పనుల గురించి విచారించారు.కళాశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని విద్యార్థులకు అధ్యాపకులకు ఆయన భరోసా ఇచ్చారు.కళాశాల విద్యార్థులకు అవసరమైన స్పోర్ట్స్ కిట్టును రూ.50 వేల రూపాయలతో కొనుగోలు చేసి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు.తమ తండ్రి అయిన బి.ఆర్ దొరస్వామి నాయుడు,కుప్పం మాజీ ఎమ్మెల్యే 1967 సంవత్సరంలో ఈ కళాశాల విద్యార్థిగా ఉండి విద్యార్థి సంఘం చైర్మన్ గా ఎన్నికై పనిచేశారని గుర్తు చేసుకున్నారు.ఈ ప్రాంత విద్యార్థులు బి.టి కళాశాలలో చేరి ఇక్కడ ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# మిట్స్ యూనివర్సిటీలో సాంకేతిక విద్యా ప్రమాణాలు భేష్

- మెక్సికో యుఎన్ఏఎం యూనివర్శిటీ బృందం ప్రశంసలు - ప్రపంచ స్థాయి అవకాశాలపై అవగాహన







**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీని అంతర్జాతీయ విద్యా,పరిశోధనా కార్యక్రమంలో భాగంగా మెక్సికోకు చెందిన ప్రతిష్ఠాత్మక నేషనల్ ఆటోనమస్ యూనివర్సిటీ ఆఫ్ మెక్సికో (యుఎన్ఏఎం)లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ జువాన్ కార్లోస్ హిడాల్గ, మెటీరియల్స్ సైన్స్ గ్రూప్ లీడర్,ఫుల్టైమ్ రీసెర్చర్-బి డాక్టర్ మోహన్ కుమార్ కేసర్ల సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ జువాన్ కార్లోస్ హిడాల్గో మాట్లాడుతూ భౌతిక శాస్త్రం,మెటీరియల్స్ సైన్స్, అంతరశాఖ పరిశోధనలలో జరుగుతున్న తాజా పరిణామాలు, ప్రపంచ స్థాయి శాస్త్రీయ సవాళ్లను అధిగమించడంలో అంతర్జాతీయ సహకారాల ప్రాధాన్యతపై అధ్యాపకులకు విలువైన అవగాహన కల్పించారు.యువ పరిశోధకులు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని, అంతర్జాతీయ పరిశోధనా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రపంచ స్థాయి అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.మిట్స్‌లోని అత్యా ధునిక పరిశోధనా ప్రయోగశాలలు,విద్యా సౌకర్యా లను సందర్శించి,విశ్వవిద్యాలయం లో అభివృద్ధి చెందు తున్న పరిశోధనా మౌలిక వసతులు,శాస్త్రీయ కార్య క్రమాలను ప్రశంసించారు. మిట్స్ మరియు మెక్సికోలోని యూఎన్ఏఎం యూనివర్సిటీల మధ్య సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, అధ్యాపకుల పరస్పర మార్పిడి కార్యక్రమాలు, అకాడమిక్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించారు.యూఎన్ఏఎం విశ్వవిద్యాలయంలో ఉన్న పరిశోధనా అవకాశాలు,అంతర్జాతీయ భాగస్వామ్య కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలకు అందుబాటులో ఉన్న అవకాశాలపై ఆయన వివరించారు.మిట్స్ వైస్ చాన్స్లర్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ మెక్సికోకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థ యూఎన్ఏఎం శాస్త్రవేత్తల సందర్శన మిట్స్‌కు గౌరవకరమని,అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన,ఆవిష్కరణలు,అకాడమిక్ ప్రతిభను మరింత విస్తరించేందుకు ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రపంచ స్థాయి భాగస్వామ్యాల ద్వారా విద్యార్థులు,అధ్యాపకులకు కొత్త అవకాశాలు అందుబాటు లోకి వస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్,పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్.నందకుమార్,అసోసియేట్ డైరెక్టర్-ఇంటర్నేషనల్ రిలేషన్స్-విజయలక్ష్మి,డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు,పరిశోధకులు పాల్గొన్నారు.

# సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా, బి రామకళ ప్రమాణ స్వీకారం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తా

**సిద్ధవటం ప్రజా సీమ**

సిద్ధవటం మండలం పెద్దపల్లె గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలినేని సుబ్బరాయుడు వారి సతీమణి రామ కళ సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలినేని రామకళ గురువారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలినేని సుబ్బరాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో మా కుటుంబం ఆవిర్భావం నుండి పనిచేస్తున్నామని కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో న్యాయం జరుగుతుందని అలాగే ఈ డైరెక్టర్ పదవి రావడానికి సహకరించిన కూటమి నాయకులకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు



# గ్రామాల అభివృద్ధే కూటమి లక్ష్యం

## -మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత

## -తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు






**రాజంపేట(ప్రజా సీమ)**


దేశానికి పట్టుకొమ్మలైనటువంటి గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం నాడు రాజంపేట మండల పరిధిలోని కొల్లవారిపల్లె గ్రామపంచాయతీలో గల మిట్ట హరిజనవాడ నందు సీ.సీ రోడ్డు మరియు మినరల్ వాటర్ ప్లాంట్ ను జగన్ మోహన్ రాజు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతగాని గత వైకాపా ప్రభుత్వంలో వైసీపీ నాయకులు రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేశారని, గ్రామాలలో వర్గ రాజకీయాలను ప్రోత్సహించి పబ్బం గడుపు కున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సి.సి రోడ్ల నిర్మాణంతోపాటు వాటర్ ప్లాంట్ లు,రక్షిత మంచినీటి ట్యాంకులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.మిట్ట హరిజనవాడలో ఆలయ నిర్మాణం కూడా చేపడతామని తామే దగ్గరుండి విగ్రహ ప్రతిష్టాపన చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న తెలుగుదేశం పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. అంతకుముందు తిప్పన జంగయ్య ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన మన్నెం పెద్ద ఓబయ్య,గుడిసె హరినాథ్ జి వెంకటసుబ్బయ్య జంబు చంద్రశేఖర్ సుబ్బరాయుడు, మహిళలు మరియు 40 కుటుంబాలు పార్టీలో చేరగా వారికి జగన్ మోహన్ రాజు సాదరంగా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,వైస్ చైర్మన్ చంగల్ రాయుడు, మండల అధ్యక్షులు రవికుమార్ నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి జీవీ సుబ్బరాజు, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమ కుమారి, సీనియర్ నాయకులు పత్తిపాటి రవి,నాగినేని నాగేశ్వరరావు నాయుడు,సురేందర్ నాయుడు, మాజీ ఉపసర్పంచ్ మేక నరసింహులు, గ్రామ అధ్యక్షులు నాగినేని పవన్ కుమార్,డైరెక్టర్ పరుశురాం నాయుడు, మేక వెంకటరమణ, గన్నె అంజయ్య, డి చంద్ర, పి పాపయ్య, వెంకటసుబ్బయ్య అంజయ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ బిసి సంక్షేమ సంఘం ఏపీ ఉపాధ్యక్షులుగా సుకుమార్ బాబు

- నియామకపత్రం అందజేసిన పి.షణ్ముగం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

జాతీయ వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కనమకుంట సుకుమార్ బాబును నియమిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి.షణ్ముగం మాట్లాడుతూ ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమం,అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, ఆయన ఆశయాలు సాధనకు పునరంకితం కావాలని కోరారు.అనంతరం సుకుమార్ బాబు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను,నిస్వార్థంగా నిర్వహిస్తామన్నారు. అలాగే జాతీయ బిసి సంక్షేమ సంఘం అభివృద్ధికి,కట్టుబడి సేవలు అందించడంతోపాటు,మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.అలాగే తమపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన,జాతీయ ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగంకు కృతజ్ఞతలు తెలిపారు.




# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.50 వేల రుపాయలు విరాళం

- ఆలయం ప్రాంగణంలో షెడ్డు నిర్మాణానికి నలపరెడ్డి.జగదీష్ కుమార్ రెడ్డి ఆర్థిక సాయం

**ప్రజా సీమ ప్రతినిధి - కోట**

నెల్లూరు జిల్లా కోట పంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేలా స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రముఖులు నలపరెడ్డి.జగదీష్ కుమార్ రెడ్డి యాభై వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. కాలనీలోని భక్తులకు, పేద ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాల నిర్వహణతో పాటు, స్థానికులు వివిధ శుభకార్యాలు, వివాహాలు జరుపుకోవడానికి శాశ్వత ప్రాతిపదికన ఒక షెడ్డును నిర్మించాలనే ఉద్దేశంతో ఆయన ఈ ఆర్థిక సాయం చేసారు. నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డితో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించిన జగదీష్ కుమార్ రెడ్డి, అనంతరం ఆ విరాళం మొత్తాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు నేరుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇండ్ల.వెంకటరమణమ్మ, మాజీ ఎంపీటీసీ ప్రసాద్‌తో పాటు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, జనసేన నాయకుడు అల్లం బాబు, మాజీ వార్డు సభ్యులు పోలమ్మ, బూదూరు అఖిల్, స్థానిక గిరిజన కాలనీ భక్తులు పాల్గొని విరాళం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు...



# సర్ ప్రక్రియలో భాగంగా నమోదు కాని ఓటర్లను త్వరితగతన నమోదు చేయించాలి

## వైయస్సార్సీపిటీసి నాయకులు సీకమాల రామచంద్రారెడ్డి

**రైల్వే కోడూరు (ప్రజా సీమ ):**

సర్ ప్రక్రియలో భాగంగా మంగంపేట సచివాలయం రైల్వే కోడూరు సచివాలయం 3 లలో బిఎల్ఎ లు మరియు బీఎల్ ఓ లతో చర్చించి ఎన్యూమరేషన్ ఫారమ్స్ అందనివారు ఎన్యూమరెషన్ ఫారం లో పేర్లు నమోదు కాని వారు త్వరితగతిన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా జాగ్రత్త వహించి ప్రతి ఒక్కరి ఓటును నమోదు చేయాలని కోరారు ఈ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఏవైనా వస్తే తన దృష్టికి తీసుకువచ్చిన పక్షంలో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్క ఓటు నమోదయ్యేలాగా చొరవ తీసుకుంటానని అన్నారు ఈ సందర్భంగా బిఎల్ఎ మరియు బిఎల్వోలకు పలు సూచనలు చేసిన సిగమాల సతీష్ రెడ్డి (రామచంద్రారెడ్డి ).



ప్రజాసీమ

# దమ్ముంటే ఇన్చార్జి పై ఆరోపణలకు ఆధారాలు చూపాలి,,

## -ప్రభుత్వ భూములను కాపాడుతాం -ప్రైవేట్ వ్యవహారాలకు టిడిపి దూరం

## -వైకాపాకే వ్యక్తిగత వ్యవహారాల్లో తల దూర్చే అలవాటు -తప్పు చేసిన వారు శిక్ష అనుభవిస్తారు -టిడిపి నాయకులు

రాజంపేట,(ప్రజా సీమ)

మేము ప్రభుత్వ భూములకు కాపలాగా, దోపిడిదారులకు వ్యతిరేకంగా పోరాడుతాం గాని వ్యక్తిగత వ్యవహారాలలో వైసీపీ లాగా తలదూర్చమని,ఇద్దరి మధ్య ఒక రిజిస్టర్ భూమికి సంబంధించి తగాదా లో టిడిపి కి గాని ఇన్చార్జి గాని ఏమి సంబంధం ఉందని, వైసిపి నాయకులు ఆరోపిస్తున్నట్లు ఏవైనా రుజువు ఉంటే బయటపెట్టాలని, అలా కాకుండా ఊళ్లో పెళ్లికి అవేదో హడావిడి చేసినట్లు వైసిపి నాయకులు వ్యవహారం ఉందని, టిడిపి ఇన్చార్జి పై విమర్శలు చేసేందుకు ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకపోవడంతో ఏ సంఘటన జరిగినా ఆయనపై మాట్లాడడం వైసిపి నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ నాయ కులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వారు పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూకనీస జ్ఞానం లేకుండా ఒక పట్టా భూమిలో వ్యవహారం ప్రభుత్వ అధికారులే జోక్యం చేసుకోరనీ,ఎందుకంటే రిజిస్టర్ భూములు, తాత ముత్తాతలకు చెందిన భూములపై అధికారులకు ఎటువంటి హక్కు ఉండదనీ,ఇక్కడ కూడా చక్రాలు మడుగు సంబంధించి ఆర్ ఎస్ ఆర్ నందు, ఆర్ హెచ్ నందు అది పూర్తిగా పట్టాభూమి ఉందనీ,మరి ఆ భూమికి యజమానులు ఎవరు అనేది ఇరువురి మధ్య వివాదం జరుగుతుంటే ఊళ్లోల పెళ్లికి కుక్కల హడావిడి అన్నట్లు ప్రభుత్వ భూములు వేల ఎకరాలు కాజేసీ ఎస్టేట్లు కట్టుకున్న మీ ఎమ్మెల్యే గురించి మాట్లాడితే నోరు మెదపని వైసిపి నాయకులు నేడు ఒక ప్రైవేట్ ల్యాండ్ సంబంధించి తగాదాను టిడిపి పార్టీకి అంట కట్టాలని చూడడం ఏమిటని, ఇరువురి మధ్య భూ తగాదా లో జోక్యం చేసుకోవడానికి రాజంపేట టిడిపి ఇన్చార్జి ఏమి మీలాగా భూ దోపిడిదారు కాదనీ,చట్టపరంగానే అది ఎవరు భూమికి తెలిసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, ఫిర్యాదు చేస్తే అధికారులే చూసుకుంటారు, లేదా కోర్టు లు ఉన్నాయనీ,ప్రభుత్వ భూములు వేల ఎకరాలు దోచుకున్నారు అంటే వాటిపై చర్చకు రమ్మంటే మాత్రం వైసిపి నాయకులు ఎవరు సిద్ధం కారనీ,చక్రాలు మడుగు సమీపంలో ఉన్న భూమి విషయంలో ఇద్దరు వ్యక్తులు అది తమ పూర్వికుల భూమి అని మాట్లాడితే అందుకు టిడిపి కి ఏం సంబంధం అని,కోట్ల రూపాయలు చేతులు మారాయి అంటున్నారు మరి దమ్ముంటే నిరూపించండి అని సవాల్ విసిరారు.వైసీపీ లాగా తెలుగు దేశం పార్టీ అవినీతికి అక్రమాలకు కొమ్ము కాయదనీ,కనీస జ్ఞానం



ఉండదు,అవగాహన ఉండదు, సబ్జెక్టు ఉండదు మరి రిజిస్ట్రేషన్ భూముల్లో అధికారులకే హక్కు ఉండదు. ఇప్పుడు వైసీపీ నాయకులు ఫిర్యాదు చేశారుగా ఎందుకు తొందర అధికారులు ద్వారా విచారణ చేయించండి. ఒకవేళ ఇందులో టిడిపికి ఎటువంటి సంబంధం లేదని తేలితే బహిరంగ క్షమాపణ చెప్పేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు.తెలుగుదేశం పార్టీలో ఉన్న వ్యక్తుల సొంత వ్యవహారాలతో పార్టీకి సంబంధం లేదనీ, భూ కబ్జాల గురించి వైసిపి నాయకులు మాట్లాడటం చూస్తుంటే రాజంపేట ప్రజలు నవ్వుతున్నారని,రాజంపేట టిడిపి ఇన్చార్జిగా చమర్తి జగన్మోహన్ రాజు ప్రభుత్వ భూములకు కాపలాదారు గానే ఉంటారనీ,ఆక్రమించిన వారికి తప్పనిసరిగా గుణపాఠం చెబుతారనీ, ప్రైవేట్ ల్యాండ్ల వ్యవహారంలోనూ, వారి వ్యక్తిగత వ్యవహారాలలోనూ, ఊళ్లో పెళ్లికి వెళ్లి హడావిడి చేయడానికి మేము వైసీపీ నాయకులం కాదనీ,రాజంపేటలో ఎవరిని అడిగిన భూ దోపిడీదారులు ఏ పార్టీ వారు అంటే సమాధానం వస్తుంది. కావాలంటే పబ్లిక్ పోల్ కూడా నిర్వహించుకోవచ్చు అని, ఇంకొకసారి ఇష్టారాజ్యంగా ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే మాత్రం పరి నామాలు కూడా తీవ్రంగా ఉంటా యనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంగల్ రాయుడు , టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, మాజీ సర్పంచ్ చుక్కా యానాది,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు జడ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కడప ఐడిపిఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్‌ను కలిసిన 'తాజావార్త' ఎడిటర్ మామిడి యల్లారెడ్డి

కడప ప్రజా సీమ

కడప జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ (×ధ్రూ=) అసిస్టెంట్ డైరెక్టర్ (ూణ) ఏ. రమేష్‌ను 'తాజావార్త' పత్రిక ఎడిటర్ యల్లారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏడి రమేష్‌ను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏడి ఏ. రమేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ సమాచారాన్ని, ప్రజా ఉపయోగకర కార్యక్రమాలను సకాలంలో ప్రజలకు చేరవేయడంలో ముద్రణా, ఎలక్ట్రానిక్ మీడియా సహకారం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య మీడియా ఒక బలమైన వారధిగా పనిచేయాలని, నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో పత్రికలు ముందుండాలని ఆయన ఆకాంక్షించారు.



# సర్ ప్రక్రియలో ప్రజా ఇబ్బందులపై తహసీల్దార్‌తో సమీక్ష

## - వార్ రూమ్‌కు వచ్చిన ఫిర్యాదులపై సత్వర స్పందన

## - వైకాపా సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె పట్టణంలోని స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియకు సంబంధించి ఏర్పాటు చేసిన వార్ రూమ్‌ను పలువురు ప్రజలు సంప్రదించి,ఓటరు నమోదు,వివరాల సవరణ,మ్యాపింగ్ తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను తెలియజేశారు.ఈ నేపథ్యంలో మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ సబ్ కలెక్టర్ సూచన మేరకు మదనపల్లె మండలం ఈశ్వరమ్మ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో మండల తహసీల్దార్ టి.మాధవితో కలిసి క్షేత్రస్థాయిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,ఓటరు వివరాల నమోదులో తలెత్తుతున్న ఇబ్బందులు,దరఖాస్తుల స్వీకరణ,మ్యాపింగ్ ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించి సమస్యలను పరిష్కరించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి,రాజకీయ పార్టీలతో కలసి అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా పారదర్శకంగా,వేగవంతంగా సర్ ప్రక్రియను నిర్వహించాలని ఎస్.నిసార్ అహమద్ సూచించారు.వార్ రూమ్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి,త్వరితగతిన పరిష్కరించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు.ఈ మేరకు ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ కరీముల్లా,మాజీ ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి,ఫయాజ్,కొత్తపల్లి మహేష్,బస్రీ,బయ్యా రెడ్డి,మహబూబ్ బాషా,శంకర నాయక్,మస్తాన్,సలీం,రామకృష్ణా రెడ్డి,వాసు,ఫయాజ్ ఖాన్,నవీద్,బాయమ్మ తదితరులతోపాటు బీఎల్ఓలు,బీఎల్ఏలు పాల్గొన్నారు.



# రాజకీయాలలో మచ్చలేని నాయకుడు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి

## - జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన హర్షవర్ధన్ రెడ్డి

మదనపల్లె (ప్రజా సీమ) :



వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్సీ,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మదనపల్లెలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి (హర్ష) పాల్గొన్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశాయ్ తిప్పారెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన నాయకుడని, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని, వైద్యవృత్తి లోను ఎంతోమందికి వైద్యసేవలు అందించారని కొనియాడారు.ప్రజాసేవ పట్ల ఆయనకున్న అంకితభావం,రాజకీయ ప్రస్థానం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు .భగవంతుని ఆశీస్సులతో డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.





# సర్ ప్రక్రియలో నమోదు కాని ఓటర్ల వివరాలను వేగవంతంగా నమోదు చేయిద్దాం.

## వైసీపీ కన్వీనర్లకు కార్యకర్తలకు పిలుపునిచ్చిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజా రెడ్డి.

రైల్వే కోడూరు (ప్రజాసేమ ):

తిమ్మిశెట్టిపల్లి గ్రామంలో భాగంగా నమోదు కాని ఓటర్ల వివరాలను తెలుసుకొని వివరాలు స్వీకరించి డిఎంఓలు బియ్యం సమన్వయం చేసుకుంటూ నమోదు చేయాలని అధికారులకు కార్యకర్తలకు తెలియజేసిన వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి మరియు సెట్టిగుంట గ్రామం నందు ప్రక్రియలో నమోదు కానీ ఓటర్లను ఈ కార్యక్రమంలో ఉపఉప సర్పంచ్ తోట శివ సాయి సర్పంచులు జంగ్రెడ్డి హరికృష్ణ రెడ్డి గోపి సుబ్రహ్మణ్యం రాజు ఎంపీటీసీ నూకమహేశ్వర్ రెడ్డి కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ బై శంకర్ రెడ్డి రమణ రెడ్డి బత్తల సుబ్రహ్మణ్యం అనంతరాజుపేట శక్తి అనంతరాజుపేట మనీ సాయి రాయల్ కొంచెం హరి చంటి నాగరాజు, ఎంపిటిసి షఫీ వార్డు మెంబర్ కరీముల్లా మున్వర్ బిల్లర్ జాకీర్ భాష ఇదయత్ ఖాదర్ వల్లి జాకీర్ భాష సాధక్వల్లి మా భాష షేక్ మున్వర్



# 153 పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి

## సర్ కార్యక్రమం ద్వారా ఎన్యూమరేషన్ పత్రాలను ఎలా పూరించాలి అనే విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన.

రైల్వే కోడూరు (ప్రజా సీమ)

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట 153 పోలింగ్ కేంద్రం ముందు గురువారం సర్ కార్యక్రమంలో భాగంగా వైసిపి పార్టీ రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి పర్యటించి ఆ పోలింగ్ కేంద్రంలోని ఓటర్లకు సర్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్ కార్యక్రమం ద్వారా మంగంపేట గ్రామపంచాయతీలో గత కొద్దిరోజులుగా పర్యటన కొనసాగిస్తున్నానని ఇందులో భాగంగా ఓటర్లకు సర్ కార్యక్రమం ఏ విధంగా ఓటర్లకు ఉపయోగపడుతుంది అలాగే ఎన్యుమరేషన్ పత్రాలు ద్వారా ఎలా వారి యొక్క వ్యక్తిగత ఓట్లను ఎలా పునరుద్ధరించుకోవాలి అనే విషయాలపై పూర్తిస్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పించి పూరించినటువంటి పత్రాలను బి ఎల్ ఓ లకు అందజేసి అంతర్జాలం ద్వారా నమోదు చేయించి వారు ఓటును పునరుద్ధరించుకొని తద్వారా ఓటును రానటువంటి ఎన్నికలలో ఉపయోగించుకునే విధంగా ఉండాలని తెలియపరచడం జరిగిందన్నారు అంతే కాకుండా పార్టీ ఏదైనా ఓటర్లకు అవగాహన కల్పించి తమ ఓటు హక్కును కాపాడుకునే విధంగా మేమంతా సటమిష్టిగా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఎ లు బి ఎల్ ఓ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# సర్ ప్రక్రియలో భాగంగా నమోదు కాని ఓటర్లను త్వరితగతన నమోదు చేయించాలి

## ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును కోల్పోకుండా జాగ్రత్తపడాలి.

## వైయస్సార్సీపిటీసి నాయకులు సీగ మాల సతీష్ రెడ్డి.

రైల్వే కోడూరు (ప్రజా సీమ ):



సర్ ప్రక్రియలో భాగంగా మంగంపేట సచివాలయం రైల్వే కోడూరు సచివాలయం 3 లలో బిఎల్ఎ లు మరియు బీఎల్ ఓ లతో చర్చించి ఎన్యూమరేషన్ ఫారమ్స్ అందనివారు ఎన్యూమరెషన్ ఫారం లో పేర్లు నమోదు కాని వారు త్వరితగతిన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా జాగ్రత్త వహించి ప్రతి ఒక్కరి ఓటును నమోదు చేయాలని కోరారు ఈ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఏవైనా వస్తే తన దృష్టికి తీసుకువచ్చిన పక్షంలో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్క ఓటు నమోదయ్యేలాగా చొరవ తీసుకుంటానని అన్నారు, ఈ ఒక్క ఓటరు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కోల్పోకుండా జాగ్రత్త పడాలని ఈ మేరకు ఓటర్లకు సూచించారు ఈ సందర్భంగా బిఎల్ఎ మరియు బిఎల్వోలకు పలు సూచనలు చేసిన సిగమాల సతీష్ రెడ్డి (రామచంద్రారెడ్డి ).

# డీఎస్పీగా పదోన్నతి పొందిన సీఐ చంద్రశేఖర్

## - ఘనంగా సన్మానించిన కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా క్రైమ్ బ్రాంచ్ సీఐగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌కు డీఎస్పీగా పదోన్నతి లభించింది.ఈ నేపథ్యంలో గురువారం కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి,రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఏ మస్తాన్,బి.వై.ఎస్.పునీత్ కుమార్,చిరు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ చంద్రశేఖర్ తన సేవాభావం, క్రమశిక్షణ, సమర్థవంతమైన పనితీరుతో ఈ పదోన్నతిని అందుకున్నారని కొనియాడారు.శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన కృషి అమోఘమన్నారు.డీఎస్పీగా మరింత ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవలందించాలని,భవిష్యత్తు లో మరింత ఉన్నత స్థితికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.



ప్రజాసీమ

# శాంతి భద్రతలను కాపాడి నేరాలను నియంత్రించండి

## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశం

## - గుర్రంకొండ పోలీస్ స్టేషన్ ఆకస్మిక సందర్శన

మదనపల్లె (ప్రజా సీమ) :

మహిళలు,చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పోలీస్ అధికారులకు సూచించారు.గురువారం ఉదయం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి గుర్రంకొండ పోలీస్ స్టేషన్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు,పెండింగ్ కేసులు,మహిళలు మరియు చిన్నారులకు సంబంధించిన ఫిర్యాదుల నమోదు,విచారణ పురోగతిని కలెక్టర్,ఎస్పీసమీక్షించారు.మహిళల భద్రతకు సంబంధించిన ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో స్వీకరించి,సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.(ఐవీఆర్ఎస్) కాల్స్ నిర్వహణలో మరింత పురోగతి సాధించాలని,కాల్స్ ద్వారా అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే బాధితుల ఇళ్లకు వెళ్లి సమస్యలను తెలుసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో బాల్య వివాహాలు,పోక్సో కేసుల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని,బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చట్టపరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.మహిళా పోలీసులు గ్రామాలు,పాఠశాలలు,కళాశాలల్లో మహిళలు,బాలికలు,చిన్నారులకు భద్రత,చట్టాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని,ప్రతి కేసు విచారణను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.కుటుంబ వివాదాలు,అదృశ్యమైన వ్యక్తుల కేసులు,మహిళల ఫిర్యాదులు తదితర అంశాలపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మీ సమస్యలపై పోలీసులు స్పందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది,ముఖ్యంగా మహిళా పోలీసులతో కలెక్టర్,జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడారు.ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడికి సత్వర సేవలు అందించాలని సూచించారు.మహిళలు,చిన్నారులకు సంబంధించిన కేసుల్లో సున్నితంగా స్పందిస్తూ బాధితుల్లో ధైర్యం నింపేవిధంగా పనిచేయాలని,చట్టాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి కృష్ణమోహన్,వాయల్పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవరెడ్డి,గుర్రంకొండ ఎస్సై రవీంద్రబాబు,మహిళా పోలీసులు,పోలీస్ సిబ్బంది తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.




# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## - సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిని కోరిన వైకాపా నేతలు

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ గురువారం మదనపల్లె డివిజన్ సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి కరీముల్లాలు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారిక నివేదికల ప్రకారం మదనపల్లె నియోజకవర్గంలో డిజిటలైజేషన్ 55 శాతం కంటే తక్కువగా పూరయిన పోలింగ్ కేంద్రాలు 31 ఉండగా,60 శాతం కంటే తక్కువగా పూర్తయిన కేంద్రాలు 59 ఉన్నాయని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పూర్తయ్యేందుకు కేవలం వారం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో,డిజిటలైజేషన్ పనులు ఈ స్థాయిలో ఉండటం ప్రజల్లో ఆందోళనకు కారణమవుతోందన్నారు.ఓటర్ల హక్కులు పరిరక్షించబడేలా అధికారులు డిజిటైజేషన్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి,పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఆయన కోరారు.ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.దీనిపై సబ్ కలెక్టర్ వెంటనే స్పందించి,డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు తలెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.



# తొట్టంబేడులో ఎస్ఐఆర్ పనుల పరిశీలన ఎంపీడీవో పి.సురేంద్రనాథ్

ప్రజా సీమ ప్రతినిధి - తొట్టంబేడు

తిరుపతి జిల్లా తొట్టంబేడు మండల అభివృద్ధి అధికారి పి.సురేంద్రనాథ్ గురువారం మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో ఎస్ఐఆర్ కార్యక్రమ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయనపూడి, పొయ్య, గాబుచేయను, రౌతుసూరమాల గ్రామాలను సందర్శించి బూత్ లెవెల్ ఆఫీసర్లులతో మాట్లాడారు. ఓటరు జాబితా సవరణ పనులు ఏ దశలో ఉన్నాయి. ఇంటి సర్వే ఎలా జరుగుతోంది. ఫారం - 6, 7, 8ల స్వీకరణ ప్రక్రియ సక్రమంగా సాగుతోందా అనే అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

# వారి దారిలోనే మేము - కూటమి ధర్మానికి ప్రతీక ఈ వేదిక.





-రైతుల సంక్షేమం - ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి. ఇదే కూటమి లక్ష్యం

-కూటమిని బలోపేతం చేయడమే లక్ష్యం,,

రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తాం

-ప్రతిపక్షంలోనూ పవన్ కళ్యాణ్ కు అండగా నిలిచిన ఘనత అతికారీ కృష్ణది.

-వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి,,

-టిడిపి జనసేన బిజెపి కలసి ప్రజా సమస్యలపై గ్రామాల అభివృద్ధిపై ముందుకు వెళ్దాం,,

సిద్ధవటం,ప్రజా సీమ

రాష్ట్రంలో కూటమి అగ్ర నాయకులు ఎలా రాష్ట్ర అభివృద్ధికి కలసికట్టుగా పనిచేస్తున్నారో రాజంపేట నియోజకవర్గంలో కూడా కూటమి నాయకుల అందరం కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని, కూటమి ధర్మానికి ప్రతీకగా సిద్ధపటం మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమం నిలుస్తుందని రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. గురువారం సిద్ధవటం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా జనసేన నాయకులు అతికారి కృష్ణ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీకి అడ్డాగా సిద్ధవటం మండలం నిలుస్తుందని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తున్న సమయంలో కూడా సిద్ధవటం మండలంలో పవన్ కళ్యాణ్ మీటింగ్ ను ఏర్పాటు చేసి తానున్నాననీ అతికారి కృష్ణ జనసేన అధినేతకు అండగా నిలిచారని, అటువంటి మండలంలో జనసేన తరఫున మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరు కావడం ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపి జనసేన బిజెపి నాయకులు ఎలా పనిచేస్తున్నారో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో తాము కూడా అదే విధంగా కూటమి ధర్మాన్ని పాటిస్తూ అభివృద్ధివైపు నడుస్తున్నామని, కార్యకర్తలు గ్రామ గ్రామాన కూటమిగా ఏర్పడి అభివృద్ధికి బాటలు వేయాలనీ, నాయకుల మధ్య సమన్వయం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందనీ, అలాంటి సమన్వయం రాజంపేటలో కూటమి నాయకుల మధ్య ఉందనీ, అందుకే ప్రతి గ్రామాన్ని కూటమి నాయకులు కార్యకర్తలు అభివృద్ధి దిశగా నడిపించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు ఇతర సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఎస్ఐఆర్ ప్రజల సహకారంతోనే విజయవంతం అవుతుంది: ఎంపీడీవో జయశ్రీ

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలోని పుల్లంపేట సచివాలయ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయశ్రీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులతో సమావేశమై ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, ఓటరు జాబితా సవరణలో ఎలాంటి అపోహలకు తావు లేకుండా చూడాలని బీఎల్ఓలకు ఎంపీడీవో సూచించారు. ప్రతి అర్హ ఓటరు ఈ ప్రక్రియలో భాగస్వామి కావాలని, అవసరమైన వివరాలను అందించి బీఎల్ఓలకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని ఓటర్లు తీసుకున్న ఫారాలను తిరిగి మరల సంబంధిత పత్రాలను జత చేసి బి ఎల్ ఓ లకు అందజేయాలని ఆమె సూచించారు.
ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు ఆనంద్ వర్ధన్, హరి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.








# శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి పుట్టినరోజు వేళ సేవాకార్యక్రమాలు

## - ఆనంద నిలయంలోని వృద్ధులకు వస్త్రదానం

మదనపల్లె (ప్రజా సీమ) :

శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి పుట్టినరోజుని పురస్కరించుకొని గురువారం మదనపల్లి పట్టణానికి చెందిన సిబ్యాల శంకర్,సిబ్యాల దుర్గాప్రసాద్ లు ధాత్రి ఆనంద నిలయంలోని వృద్ధులకు మందికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.వృద్ధులందరూ శ్రీశ్రీశ్రీ శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వస్త్రాలను స్వీకరించారు. దశమ దానాలలో ఒకటైన వస్త్రదానాన్ని ధాత్రి ఆనంద నిలయంలోని వృద్ధుల సమక్షంలో జరిపించిన చాముండేశ్వరికి ధాత్రి ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ స్వాతి చక్రపాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మదనపల్లిలో ఉన్న మా ఆనంద నిలయాన్ని గుర్తుపెట్టుకొని ఒక మంచి కార్యక్రమాన్ని పుట్టినరోజు సందర్భంగా జరిపించిన చాముండేశ్వరి మహర్షికి, వీటిని సిబ్యాల శంకర్ మొదలగు నిర్వాహకులకు,సంస్థ సభ్యులు మరియు ఆనంద నిలయంలోని వృద్ధులు శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సిబ్యాల శంకర్, సిబ్యాల దుర్గాప్రసాద్,ప్రాజెక్ట్ డైరెక్టర్ వినీత,కో-ఆర్డినేటర్ శంకరయ్య,30 మంది ఆనంద నిలయంలోని వృద్ధులు,కుక్ అఖిల,గులాబ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.






# అనుమానాస్పద స్థితిలో నిండు గర్భిణీ మృతి!

నెల్లూరు జిల్లా కోట మండలంలో విషాదం..!

తూర్పు కండ్రిగకు చెందిన ఎనిమిది నెలల గర్భిణి

బిందుకు బుధవారం అస్వస్థత

విద్యానగర్ లోని 'కుసుమ ఆసుపత్రి'లో చికిత్స అనంతరం

ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో మృతి

ఇంజక్షన్ వికటించడం వల్లే బిందు మృతి చెందిందంటూ ఆరోపణ!

కుసుమ ఆసుపత్రి యాజమాన్యం పై కఠిన చర్యలకు డిమాండ్!

**ప్రజా సీమ ప్రతినిధి - కోట**



నెల్లూరు జిల్లా కోట మండలం గూడలి పంచాయతీ పరిధిలోని తూర్పు కండ్రిగ గ్రామానికి చెందిన ఓ ఎనిమిది నెలల గర్భిణి బుధవారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బంధువుల కథనం మేరకు తూర్పు కండ్రిగ గ్రామానికి చెందిన కట్టా షణ్ముఖంకు, ముత్తుకూరు మండలం బలిజపాళెం గ్రామానికి చెందిన బిందుకు మూడు సంవత్సరాల క్రితం వివాహం అయింది. షణ్ముఖం కోట పట్టణంలో 'షణ్ముఖం ఫ్యాషన్ స్టైల్స్' వస్త్ర దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈ దంపతులు ఇద్దరికీ ఒక కుమార్తె కలదు. ప్రస్తుతం ఎనిమిది నెలల గర్భిణిగా ఉన్న బిందు ప్రతి నెలా గూడూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకునేది. ఈ క్రమంలో ఐదు రోజులుగా దగ్గు, నెమ్ము, ఒంటి నొప్పులతో బిందు బాధపడుతుండడంతో విద్యానగర్ లోని కుసుమ హాస్పిటల్ కు తీసుకెళ్లారు. మొదట నెబ్యులైజర్ ఉంచి అనంతరం ఓ ఇంజక్షన్ వేశారు. నిండు గర్భిణి అయిన తన భార్యకు ఇంజక్షన్ వేయవద్దని భర్త షణ్ముఖం హాస్పిటల్ సిబ్బందిని ప్రాధేయపడినప్పటికీ వారు బాధితుడి ఆవేదనను ఏమాత్రం పట్టించుకోకుండా డాక్టర్ నువ్వా మేమా అంటూ ఎదురు ప్రశ్నించి వారించి ఇంజక్షన్ సురక్షితమేనని భరోసా ఇస్తూ బలవంతంగా ఇంజక్షన్ వేశారు. చికిత్స అనంతరం దంపతులు ఆసుపత్రి నుంచి ఇంటికి తిరిగి వెళ్తూ విద్యానగర్‌లోని ఒక టిఫిన్ వద్ద ఆగి అక్కడ టిఫిన్ తింటున్న సమయంలోనే బిందు ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోయింది. కంగారుపడిన భర్త ఆమెను మొదట కోట పట్టణంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కు తీసుకెళ్లగా..ఆ ఆసుపత్రి వైద్యుడు ఆటోలోనే ప్రాథమికంగా పరీక్షించి కోట సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెంటనే తీసుకెళ్ళమని సూచించారు. దీంతో కోట సామాజిక ఆరోగ్య కేంద్రానికి గర్భిణిని తరలించగా..అక్కడ పరీక్షించిన వైద్యులు బిందు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. నిండు గర్భిణి బిందు మరణవార్త విని భర్త, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు, భారీ సంఖ్యలో కోట సీహెచ్‌సీ వద్దకు చేరుకుని కుసుమ హాస్పిటల్ వైద్యురాలి నిర్లక్ష్యం వల్లే బిందు ప్రాణాలు కోల్పోయిందని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేసారు. బాధితురాలి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని బాధ్యులైన ప్రైవేట్ ఆసుపత్రి వైద్యురాలి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు తీవ్రంగా డిమాండ్ చేసారు. అనంతరం కుసుమ ఆసుపత్రి వద్దకు వెళ్లగా యాజమాన్యం ఆసుపత్రికి తాళాలు వేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోవడంతో అక్కడ ఆందోళన చేపట్టారు. కోట పోలీస్ స్టేషన్ లో వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసారు. గురువారం సమాచారం అందుకున్న కోట తహసీల్దార్ జయజయరావు, పోలీసుల సమక్షంలో సీహెచ్‌సీలోనే బిందు మృతదేహానికి పంచనామా చేసారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ డోమ్ ప్రియా రావు పర్యవేక్షణలో మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించారు. బుధవారం రాత్రి నుండి గురువారం మధ్యాహ్నం వరకు అక్కడికి చేరుకున్న బంధువుల రోదనలతో ఆసుపత్రి ప్రాంగణం మిన్నంటింది...

# ఒక గొప్ప భక్తి కార్యక్రమానికి మీడియాను దూరం పెట్టడం ఎంతవరకు సమంజసం..?


- మీడియాకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆహ్వానం ఎక్కడుంది టీటీడీ...

- ఎమ్మెల్యే మీడియా పూర్తిగా ఈ విషయంలో విఫలమయింది.

- ప్రతి విషయాన్ని కవర్ చేసి... మీ రాజకీయానికి వెన్నంటే నడుస్తున్న మీడియాపై నిర్లక్ష్యం తగదు

**ప్రజా సీమ : చంద్రగిరి.**

శ్రీ కోదండరామస్వామి ఆలయంలో రేపు జరగనున్న అత్యంత వైభవమైన 'దీపోత్సవం' కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు ఒకవైపు సర్వాంగ సుందరంగా జరుగుతుంటే, మరోవైపు మీడియా పట్ల స్థానిక నాయకత్వం, టీటీడీ అధికారుల నిర్లక్ష్యం చర్చనీయాంశంగా మారింది. ఇంతటి మహోత్తరమైన, భక్తిని పెంపొందించే కార్యక్రమం జరుగుతున్నా, కనీసం విలేకరులకు సమాచారం అందించే చిన్నపాటి బాధ్యతను కూడా అధికారులు మర్చిపోయారు. మీడియా ప్రతినిధులకు కనీసం ప్రవేశ పాసులు ఇవ్వలేని దుస్థితిలో టీటీడీ అధికారులు ఉండటం బాధాకరం. కేవలం సోషల్ మీడియా గ్రూపుల్లో షేర్ చేసుకుంటే సరిపోతుందనే అనాలోచిత ధోరణి అధికారులలో కనిపిస్తోంది. మీడియాను కూడా గుర్తించలేనంతగా పరిస్థితి దిగజారిందా? అని చంద్రగిరి విలేకరులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే కి సహకరిస్తున్న కొందరు బాధ్యతాయుతమైన వ్యక్తులు, మీడియా ఎదుర్కొంటున్న ఈ ప్రాథమిక సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లలేకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం. వ్యవస్థను 'ఆట' బొమ్మగా మార్చకండి: "మా మాట చెల్లుబాటు అవుతుంది కదా" అని వ్యవస్థను ఎలా పడితే అలా నడిపిస్తే, చివరకు అది వ్యర్థమే అవుతుంది. వేలాది మంది మహిళా భక్తులు, మంగళ వాయిద్యాలు, దీప కాంతులతో కనుల పండుగగా జరగబోయే ఈ కార్యక్రమాన్ని అందరినీ కలుపుకుని పండుగలా చేయాల్సిన నాయకత్వం, మీడియాను విస్మరించడం వల్ల భవిష్యత్తులో నష్టపోయేది ఆ కార్యక్రమ ప్రచారమే. ఇప్పటికైనా స్థానిక నాయకులు, టీటీడీ అధికారులు మేల్కొని మీడియా పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని వీడాలని మనవి. ఇంతటి భక్తి కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటూనే... వ్యవస్థలో మీడియాకున్న ప్రాధాన్యతను గుర్తించాలని ప్రతి జర్నలిస్టు కోరుకుంటున్నారు.



# విద్యార్థుల్లో చదువుపై శ్రద్ధ పెంపొందించే దిశగా మార్గనిర్దేశం

- సెల్‌ఫోన్లను సద్వినియోగం చేసుకోవాలని సూచనలు.
- సైబర్ నేరాలపై అవగాహన మరియు జాగ్రత్తలు.
- చైల్డ్ మ్యారేజెస్, మాదక ద్రవ్యాలు మరియు అత్యవసర సేవలపై అవగాహన.
- రోడ్డు భద్రతా నియమాలపై సూచనలు.
- అపరిచితుల నుంచి ఆహారం, బహుమతులు స్వీకరించవద్దని హెచ్చరిక.
- అత్యవసర సేవల నెంబర్ 112 వినియోగంపై వివరణ.
- మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన.
- విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసుల అవగాహన కార్యక్రమాలు

**ప్రజా సీమ : తిరుపతి.**

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులతో ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహిస్తూ, సెల్‌ఫోన్లను మంచి పనులకే ఉపయోగించాలని, అనవసరమైన వీడియోలు మరియు హానికరమైన ఆన్‌లైన్ కంటెంట్‌కు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి, మోసపూరిత లింకులు, తెలియని కాల్స్, ఓటీపీలు పంచుకోవడం వంటి చర్యల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు.పిల్లలతో నిర్వహించిన అవగాహన సదస్సుల్లో చైల్డ్ మ్యారేజెస్ చట్ట విరుద్ధమని, బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. అలాగే మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన సమస్యలు తలెత్తుతాయని తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నెంబర్‌కు కాల్ చేయాలని, మహిళలు, చిన్నారులు మరియు ప్రజల భద్రత కోసం అందుబాటులో ఉన్న పోలీసు సేవల గురించి కూడా వివరించారు. విద్యార్థులు స్కూల్‌కు వస్తూ, వెళ్లేటప్పుడు రోడ్డు దాటేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించడం, వాహనాల రాకపోకలను గమనించి రోడ్డు దాటడం వంటి భద్రతా చర్యలను వివరించారు.అదేవిధంగా ఎవరైనా తెలియని వ్యక్తులు తినుబండారాలు, బహుమతులు లేదా ఇతర వస్తువులు ఇచ్చినా వాటిని స్వీకరించవద్దని, వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. ఈరోజు తిరుపతిలోని శ్రీ







కోదండరామ స్వామి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించడం, జీబ్రా క్రాసింగ్‌ల వినియోగం మరియు ఇతర రోడ్డు భద్రతా నియమాల గురించి విద్యార్థులకు వివరించారు.

# సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత, మహిళలపై నేరాలు, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన.

- బాల్య వివాహాలు, గంజాయి దుష్ప్రభావాలు, సోషల్ మీడియా ప్రభావంపై చైతన్యం.
- గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశంపై చిన్నారులకు ప్రత్యేక సూచనలు.
- అత్యవసర సేవల కోసం డయల్ 112, మహిళల హెల్ప్‌లైన్ 181, సైబర్ మోసాల హెల్ప్‌లైన్ 1930 వినియోగంపై అవగాహన.

**ప్రజా సీమ : తిరుపతి.**

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపిఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు విద్యార్థులు, యువత మరియు ప్రజలకు చట్టపరమైన అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. సమాజంలో నేరాల నివారణతో పాటు మహిళలు, చిన్నారుల భద్రతపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని వెల్లడించారు.ఈ సందర్భంగా పెనగలూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కంభాలగుంట గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలను సందర్శించి విద్యార్థినులతో అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత, మహిళలపై జరిగే నేరాలు, పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ, గంజాయి దుష్ప్రభావాలు, "గుడ్ టచ్ బ్యాడ్ టచ్" వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన టోల్ ఫ్రీ నంబర్ల గురించి అవగాహన కల్పించి, విద్యార్థుల సమస్యలను తెలుసుకుని సూచనలు చేశారు. అలాగే శ్రీహరికోట పోలీస్ స్టేషన్ ఎస్ఐ అందుబాటులో ఉన్న సిబ్బందితో కలిసి జడ్.పి.హెచ్. పాఠశాల, షార్‌ను సందర్శించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ భద్రత, మహిళలపై నేరాలు, సోషల్ మీడియా ప్రభావం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, పోక్సో చట్టం, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 ద్వారా ఫిర్యాదు చేసే విధానం వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు.పోలీస్ అధికారులు మాట్లాడుతూ, తెలియని వ్యక్తుల లింకులు, ఓటీపీలు లేదా వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. మాదకద్రవ్యాలు విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, మహిళలు, చిన్నారులపై నేరాలు, సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరింది. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, మహిళల సహాయం కోసం 181, సైబర్ మోసాల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని సూచించారు.





# వేదాంతపురం 250 కాలనీలో భూ వివాదం.. ఉద్రిక్తత, రోడ్డెక్కిన మహిళలు

**ప్రజా సీమ : తిరుపతి రూరల్.**





తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ పరిధిలోని 250 కాలనీలో భూ వివాదం గురువారం ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది.కాలనీ ప్రజలందరికీ ఉపయోగపడాల్సిన స్థలాన్ని కొందరు టీడీపీ నాయకులు ఆక్రమించేందుకు ప్రయత్నించారని స్థానికులు ఆరోపించారు. దీనిని అడ్డుకునేందుకు వెళ్లిన కాలనీ వాసులతో పాటు మహిళలపై దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న మాజీ సర్పంచ్ చెరకుల జనార్ధన్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని కాలనీ ప్రజలకు మద్దతుగా నిలిచి ఆక్రమణ యత్నాన్ని అడ్డుకున్నారు.ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.విషయం తెలుసుకున్న తిరుచానూరు పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ఇరువర్గాలను శాంతింపజేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.పోలీసులు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు పరిశీలించి ఆ భూమికి సంబంధించిన విషయంలో పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిర్ణయం తీసుకునే వరకు ఎవరూ ఆ స్థలంలోకి ప్రవేశించరాదని ఇరువర్గాలకు స్పష్టం చేశారు.దీంతో ఉద్రిక్త పరిస్థితి సద్దుమణిగింది.అయితే అధికార పార్టీ నాయకుల అండతోనే ఆ భూ ఆక్రమణలకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు.ప్రజలకు ఉపయోగపడే స్థలాలను పరిరక్షించి, భూ వివాదంపై పారదర్శక విచారణ నిర్వహించి న్యాయం చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు.

ప్రజాసీమ

# జర్నలిస్టు సురేంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

### - సహచర జర్నలిస్టుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యూనియన్ సభ్యులు

**ప్రజా సీమ ప్రతినిధి - కోట**

నెల్లూరు జిల్లా కోట మండలం కోటలో గురువారం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో డబ్ల్యూ.జే.యు కార్యవర్గ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ మట్టిగుంట. సురేంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు జర్నలిస్ట్ సురేంద్రబాబును పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. సురేంద్రబాబు జర్నలిజం రంగంలో ఎన్నో సంవత్సరాలుగా నిష్పక్షపాత వార్తలను ప్రజలకు అందిస్తూ..సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ..విశేష సేవలు అందిస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మరెన్నో విజయాలు సాధించి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు సి.హెచ్ మస్తానయ్య, పురిని.సుబ్రమణ్యం, కట్టా. జనార్దన్, మద్దూరు.స్వరూప్ పురిని.రవి,పాకం. చెన్నకేశవులు పాల్గొన్నారు...








# తాడిచర్ల-2 కేటాయింపు కిషన్ రెడ్డి కృషి ఫలితమే

### యూపిఏ హయాంలో కేటాయింపు అవాస్తవం

### భట్టి వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి ఎమ్మెల్యే పాయల శంకర్

**న్యూఢిల్లీ,జూలై9 ప్రజా సీమ :**

తాడిచర్ల-2 గని కేటాయింపు పూర్తిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి ఫలితమేనని ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్అన్నారు.యూపీఏ-2 ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ తాడిచర్ల-2 బొగ్గు గనిని సింగరేణికి కేటాయించలేకపోయిందని విమర్శించారు. సింగరేణికి మీరేం చేశారని భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బిడ్డగా, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీని ఒప్పించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ గనిని సింగరేణికి కేటాయింపునకు కృషి చేశారని పేర్కొన్నారు. తాడిచర్ల గని కేటాయింపును సింగరేణి కార్మిక సంఘాలు స్వాగతిస్తూ ప్రధాని మోదీ, కిషన్ రెడ్డికి పాలాభిషేకాలు చేస్తున్నాయని తెలిపారు. కార్మికుల్లో వ్యక్తమవుతున్న ఆనందాన్ని, బీజేపీకి వస్తున్న ప్రజాదరణను కాంగ్రెస్ సహించకలేకపోతోందన్నారు. సింగరేణి ఆర్థిక పరిస్థితిపై కూడా పాయల శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిపై రూ.32 వేల కోట్ల బకాయిలు మోపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో రూ.22 వేల కోట్ల బకాయిలు పెట్టిందని అన్నారు. మొత్తం రూ.55 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ఈ రెండు పార్టీల నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయిలను ఎప్పుడు, ఎలా చెల్లిస్తుందో స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని తెలిపారు. సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉందని, సంస్థ వ్యవహారాల్లో కేంద్రం మరింత చురుకుగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన 51 శాతం వాటా పేరుతో సింగరేణి నిధులను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. బంగారు గనిలాంటి సింగరేణిని చీకట్లోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి కేంద్రం పూర్తి స్థాయిలో జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాల తో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.

# యర్రావారిపాలెం కు కేంద్ర శాస్త్రవేత్తలకమిటీ

యర్రావారిపాలెం కు కేంద్ర శాస్త్రవేత్తలకమిటీ.

### తోతాపురి మామిడి సాగుపై అధ్యనంకోసం యర్రావారిపాలెం కు కేంద్ర శాస్త్రవేత్తలకమిటీ

### మండలంలో మామిడి రైతుల సమస్య లను శాస్త్రవేత్తల దృష్టికి తెచ్చినఉద్యనవనశాఖఅధికారి ఆసియా

**ప్రజా సీమ : యర్రావారిపాలెం.**

తోతాపురి అధ్యయనంపై ఐ సి ఏ ఆర్ శాస్త్రవేత్తల కమిటీ కేంద్రం నుండి ఈరోజు ఎర్రవారిపాలెం మండలంలోని సిద్దేశ్వర కలెక్షన్ సెంటర్ లో మామిడి రైతులతో చర్చించారు.యేటా తోతాపురి మామిడి కి రేటు తగ్గుతూ ఉండడం అందుకు గల కారణాలు ,రైతుల యొక్క సమస్యలు రైతులను ఐసీఆర్ ఎక్స్పర్ట్ టీమ్ అడిగి తెలుసుకోవడం జరిగింది. చిన్నగొట్టిగలు, ఎర్రవారిపాలెం మండలంలోని మామిడి రైతులు వారి సమస్యలను శాస్త్రవేత్తలు మరియు ఉద్యాన అధికారులకు తెలియజేయడం జరిగింది.గత ఏడాది 2025 మరియు ఈ ఏడాది 2026 ప్రభుత్వం తోతాపూరి మామిడి రైతుకి కిలోకి 4/- రూపాయలు చొప్పున సబ్సిడీ ఇవ్వటం జరిగింది. అదేవిధంగా గుజ్జు పరిశ్రమ వారు కూడా రో,, 8 /నిస్త్ర ఇవ్వాలని అదేశించినప్పటి కి గుజ్జు పరిశ్రమలవారు ఎనిమిది రూపాయల కేజీకి ఇవ్వలేదు అని రైతులు వాపోయారు .ఎకరాకి 25 వేల నుంచి 30 వేల రూపాయలు రైతుకి ఖర్చు వస్తుంది.కానీధర లేదు అని సమస్యలురైతులువివారించారు.శాస్త్రవేత్తలు తోతాపురి మామిడి ఉద్దేశించి రైతులు తమ యొక్క పంట నాణ్యత పెంచుకుంటే మంచి రేటు పలుకుతుందని అటువంటి చర్యలు పాటించాలని తెలియజేశారు గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ జి ఏ పి గ్రేడింగ్ పద్ధతి ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ ఫ్రూట్ కవర్ సకాలంలో పెస్టిసైడ్స్ స్ప్రే చేసుకోవడం వల్ల రైతుకి పలుమార్లు స్ప్రేయింగ్ చేసుకునే అవకాశాలు లేకుండా పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని మంచి క్వాలిటీ కాయని తీసుకోవడం ద్వారా మంచి రేటు పలుకుతుందని ఉద్యాన శాఖఅధికారి ఆసియా రైతులకు వివరించారు.రాష్ట్రస్థాయి అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్,హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు ప్రభుత్వానికి సమర్పించి తోతాపూరి మామిడి కి తగిన పరిష్కారం అందజేస్తామని తెలియజేశారు.





ఐసీఎఆర్ టీం డాక్టర్ దామోదరన్,డైరెక్టర్ ఐసీఏఆర్ లక్నో , డాక్టర్ ఎం శంకరం ,హెడ్ ,పండ్ల విభాగము ఐసీఏఆర్ బెంగళూరు డాక్టర్ సింగ్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త ఐ సి ఏ ఆర్ లక్నో, సి.బి.హరినాథ్ రెడ్డి అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ దేవముని రెడ్డి జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ శివ కుమారి ఉద్యాన అధికారి తిరుపతి, చిన్నగొట్టిగలు ఉద్యాన అధికారిఆసియా & గ్రామ ఉద్యానవన సహాయకులు మామిడి రైతులు పై కార్యక్రమానికి పాల్గొన్నారు

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమాన్ని జూలై 12 నాటికి పూర్తి చేస్తాం

### భారత ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్









**ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్.**

భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) ప్రక్రియను జూలై 12 నాటికి పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో భారత ఎన్నికల సంఘం సీనియర్ ఉప ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (జజూా)తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పురోగతిని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటి వరకు 73.4 శాతం ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ పూర్తయిందని తెలిపారు. అలాగే ఏ.ఎస్.డి.జాబితా పరిశీలనలో 4.42 శాతం పని పూర్తయిందని, మరో 7 నుంచి 8 శాతం వరకు ఏ. ఎస్.డి. నమోదులు ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇంకా సేకరించాల్సిన ఫారాలు, ఏ.ఎస్.డి.కు సంబంధించిన నమోదులను గుర్తించి, వాటి డిజిటలైజేషన్, అప్‌లోడింగ్ ప్రక్రియను వచ్చే 24 గంటల్లో పూర్తి చేస్తామని, శుక్రవారం సాయంత్రాని కల్లా ఈ ప్రక్రియను పూర్తిచేసే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారని వివరించారు. జిల్లాలో మిగిలిన సుమారు 8 శాతం పనిని పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని, జూలై 12 నాటికి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తిచేసి, అనంతరం తుది ధృవీకరణ, సమీక్ష ప్రక్రియలను చేపడతామని తెలిపారు. పని పురోగతిని మరింత వేగవంతం చేయడానికి 80 శాతం కంటే తక్కువ పురోగతి నమోదైన లేదా వెనుకబడిన బూత్‌లకు అదనంగా ఇద్దరు నుంచి ముగ్గురు అధికారులను కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం వేళల్లో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ చేపడుతుండగా, సాయంత్రం వేళల్లో అదనపు బృందాలు వారితో కలిసి కూర్చుని ఫారాల పరిశీలన, డిజిటలైజేషన్, ఆన్‌లైన్ అప్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. జిల్లా యంత్రాంగం, ఎన్నికల విభాగం అధికారులు, బూత్ లెవల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నందున భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా జూలై 12 నాటికి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏపీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోథేటి, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, తిరుపతి ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ శారదా దేవి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి, ఎన్నికల సెల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వభూమిల్లోకి ప్రవేశిస్తే చట్టపరమైన చర్యలు - కోటకాడపల్లి వి అర్ ఓ రవినాయక్

**ప్రజా సీమ : ఎర్రావారిపాళ్యం.**



యర్రావారిపాలెం మండలం బోడేవాండ్లపల్లి రెవిన్యూ గ్రామం కోటకాడపల్లి పంచాయతీ పరిది లో కొందరు ప్రభుత్వభూమిని ఆక్రమించడంతో మండల తహసీల్దార్ శ్రీదేవిగారి ఆదేశాలతో స్థానిక సర్వేయర్ షణ్ముఖప్రియా వి ఆర్ ఓ రవినాయక్ రికార్డులు పరిశీలించి ప్రభుత్వభూమి అని నిర్ధారించడం జరిగింది. బుట్టవాని కుంటకు సంబందించిన పాత బుట్టావానికుంట ప్రాంతం లో గ్రామం లో ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాల కోసం గత తహసీల్దార్ పరమేశ్వరస్వామి గుర్తించగా అక్రమణ కు గురైందని గుర్తించిన వి ఆర్ ఓ ప్రభుత్వ స్థలం అని బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. కోటకాడపల్లెకు చెందిన కలికిరేణికుంట ఆక్రమణ గురైందని గుర్తించి వి ఆర్ ఓ ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ బోర్డు లు ఏర్పాటు చేసిన భూముల్లోకి ఎవరైనా ప్రవేశిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వి ఆర్ ఓ రవినాయక్ తెలిపారు. ప్రభుత్వభూములు అన్యక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటున్న రెవెన్యూ సిబ్బంది ని ప్రజలు ప్రసంసిస్తున్నారు.

ప్రజాసేవ

# మరో సస్పెన్స్ థ్రిల్లర్... వదల

సీనియర్ నటుడు జగపతిబాబు ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న సైకలాజికల్ థ్రిల్లర్ 'వదల' విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు అకెళ్ల వి. కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం ఈ నెల 17వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుండగా, ప్రస్తుతం చిత్ర బృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది. ఈ చిత్రంలో లయ కథానాయికగా నటించగా, హృతిక శ్రీనివాస్ అత్యంత కీలక పాత్రలో కనిపించనున్నారు. కిషోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ట్రైలర్‌ను గమనిస్తే, మొదట ఒక సాధారణ కుటుంబ కథలా సినిమా ప్రారంభమవుతుంది. ఇరవై ఏళ్లుగా సంతోషకరమైన దాంపత్య జీవితాన్ని గడుపుతున్న దంపతులుగా జగపతిబాబు, లయ కనిపిస్తారు. ఒకరిపై ఒకరికి అపారమైన ప్రేమ, ఆప్యాయతతో జీవిస్తున్న వారి జీవితంలోకి అనూహ్యంగా ఓ యువతి ప్రవేశించడం కథను పూర్తిగా మలుపుతిప్పుతుంది. పక్కింటికి వచ్చిన ఆ యువతి జగపతిబాబు పాత్రపై ప్రమాదకరమైన స్థాయిలో మోజు పెంచుకోవడం, క్రమంగా అది వ్యామోహంగా మారడం ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. అదే సమయంలో లయ పాత్రకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపులు రావడం, కుటుంబంపై ముప్పు పెరగడం కథలోని సస్పెన్స్‌ను మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో కుటుంబాన్ని కాపాడుకోవడానికి పోరాడే వ్యక్తిగా జగపతిబాబు కనిపిస్తున్నారు. కుటుంబ బాధ్యతలు, అనుకోని ప్రమాదం మధ్య చిక్కుకున్న వ్యక్తి పాత్రలో ఆయన నటన ట్రైలర్‌లోనే ఆకట్టుకుంటోంది. లయ కూడా సహజమైన నటనతో కుటుంబ భావోద్వేగాలను బలంగా ఆవిష్కరించినట్లు కనిపిస్తోంది. మరోవైపు హృతిక శ్రీనివాస్ పోషించిన పాత్ర ట్రైలర్‌కే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆమె హావభావాలు, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. దర్శకుడు అకెళ్ల వి. కృష్ణ మరోసారి థ్రిల్లర్ జానర్‌పై తన పట్టు చూపించినట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. కథలో ఎక్కడా సస్పెన్స్ తగ్గకుండా, అదే సమయంలో కుటుంబ భావోద్వేగాలను కూడా సమతుల్యంగా చూపించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆ యువతి అసలు ఉద్దేశం ఏమిటి? ఆమె జగపతిబాబు జీవితంలోకి ఎందుకు వచ్చింది? ఈ సంఘటనల వెనుక అసలు నిజం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలనే ఆసక్తిని ట్రైలర్ చివరి వరకు కొనసాగిస్తుంది. ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ చోటా కె. నాయుడు అందించిన విజువల్స్ థ్రిల్లర్ మూడ్‌ను మరింత బలపరిచాయి. డార్క్ టోన్స్, విజువల్ ఫ్రేమింగ్ కథలోని ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. సంగీత దర్శకుడు కార్తీక్ కోడకండ్ల అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రతి సన్నివేశానికి అదనపు థ్రిల్‌ను జోడించింది.




# నేడు విడుదలవుతున్న ..లెనిన్

## మరికొన్న డబ్బింగ్ మూవీలు కూడా సందడి

ఈ నెల రెండో శుక్రవారం బాక్సాఫీస్ వద్ద సరికొత్త చిత్రాల సందడి నెలకొనబోతోంది. ఈ వారం టాలీవుడ్ నుంచి అఖిల్ అక్కినేని మోస్ట్ అవేటెడ్ యాక్షన్ డ్రామా 'లెనిన్' నేరుగా థియేటర్లలోకి వస్తుండగా, దీనికి పోటీగా భారీ సంఖ్యలో డబ్బింగ్ సినిమాలు కూడా రేసులో నిలిచాయి. ఇక వైవిధ్యమైన కథాంశాలతో, విభిన్న జోనర్లలో ప్రేక్షకులను అలరించేందుకు ఆసక్తికరమైన చిత్రాలు విడుదలవుతున్నాయి. అఖిల్ అక్కినేని కెరీర్‌లోనే అత్యంత రగ్గడ్ లుక్‌లో కనిపించనున్న యాక్షన్ డ్రామా 'లెనిన్'. మురళి కిషోర్ అబ్బురు దర్శకత్వంలో రాయలసీమ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఒక అందమైన ప్రేమకథ హింసాత్మక మలుపులు తిరిగితే ఎలా ఉంటుందనే కథాంశంతో వస్తున్న ఈ సినిమాను నాగార్జున అక్కినేని, సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. థమన్ ఎస్ దీనికి సంగీతం అందించారు. ఇకపోతే మైథాలజీ మరియు యాక్షన్ ఎలిమెంట్స్‌తో వస్తోన్న చిత్రం 'వాసుదేవ సుతం'. పూరీ జగన్నాథ ఆలయంలో దాగి ఉన్న ఒక పవిత్రమైన శక్తిని రక్షించడానికి ఒక యువకుడు చేసే పోరాటమే ఈ సినిమా కథ. మాస్టర్ మహేంద్రన్, అంబికా వాణి, సుమేధా బజాజ్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి వైకుంఠ్ బోను దర్శకత్వం వహించగా, మణిశర్మ సంగీతాన్ని సమకూర్చారు.ఇకపోతే మలయాళంలో విడుదలై తెలుగులో రాబోతున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'ఐ, నోబడీ'. నిసామ్ బషీర్ దర్శకత్వంలో పృథ్వీరాజ్ సుకుమారన్, పార్వతి తిరువోతు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం, ఒక భారీ బ్యాంక్ దోపిడీ కేసులో అన్యాయంగా ఇరుక్కున్న ఒక సాధారణ వ్యక్తి తన నిర్దోషిత్వాన్ని ఎలా నిరూపించు కున్నాడు అనే కథతో సాగుతుంది. తమిళ రొమాంటిక్ కామెడీ చిత్రం 'లవ్ ఓ లవ్' కూడా నేడు తెలుగు ప్రేక్షకులను పలకరించనుంది. మహేష్ రాజేంద్రన్ దర్శకత్వంలో పవిష్ నారాయణన్, నాగ దుర్గ, ఆదిత్య కతిర్ నటించిన ఈ సినిమా, అప్పుల్లో మునిగిపోయిన ఒక యువకుడి ప్రేమకథ చుట్టూ తిరుగుతుంది. ఇందులో ప్రముఖ దర్శకులు సెల్వరాఘవన్, కె. ఎస్. రవికుమార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రేమ, బ్రేకప్ మరియు గుండె లోతుల్లోని భావాల సమాహారంగా వస్తోన్న భావోద్వేగభరిత చిత్రం 'హృదయం మురళి'. అథర్వ మురళి, ప్రీతి ముకుందన్ జంటగా ఆకాష్ భాస్కరన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కాయాదు లోహర్, నిహారిక ఎన్.ఎమ్ ఇతర పాత్రలు పోషించారు. తమిళంలో 'ఇదయం మురళి'గా, తెలుగులో 'హృదయం మురళి'గా ఈ సినిమా రిలీజ్ కానుంది. బాలీవుడ్ నుంచి నవ్వుల పండగను తీసుకురావడానికి 'ధమాల్ 4' వస్తోంది. ఇంద్ర కుమార్ దర్శకత్వంలో అజయ్ దేవగన్, రితీష్ దేశ్‌ముఖ్, అర్షద్ వార్సి, జావేద్ జాఫేరి, సంజయ్ మిశ్రా, రవి కిషన్ కలయికలో వస్తోన్న ఈ క్రేజీ కామెడీ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను నవ్వించడానికి సిద్ధమైంది. ఇలా విభిన్నమైన జోనర్లతో, భారీ సంఖ్యలో డబ్బింగ్ సినిమాలతో ఈ శుక్రవారం బాక్సాఫీస్ కళకళలాడబోతోంది.





# వర్షంలో 12 గంటలపాటు ఏకబిగిన చిరు షూటింగ్

## మైసా కోసం అండర్ వాటర్‌లో రష్మిక సాహసం

ప్రేక్షకులను అలరించడం కోసం నటీనటులు ఎంత కష్టాన్నైనా భరిస్తారు. పాత్ర కోసం ఎంత రిస్క్ అయినా తీసుకుంటారు. ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో చిరంజీవి హీరోగా రానున్న మెగా 158 ఒకటైతే.. రష్మిక ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'మైసా' మరొకటి. ఈ చిత్రాల కోసం అటు చిరు.. ఇటు రష్మిక ఎంతో కష్టపడుతున్నారు. తాజాగా ఈ రెండు సినిమాల అప్‌డేట్స్‌ను ఆయా చిత్రబృందాలు పంచుకున్నాయి. మెగా 158లో వర్షంలో సీక్వెన్స్ కోసం చిరంజీవి 12 గంటలు ఏకధాటిగా షూటింగ్ చేయగా.. 'మైసా' కోసం రష్మిక అండర్ వాటర్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో మెగా158 (వర్కింగ్ టైటిల్) తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన ఓ భారీ సెట్‌లో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఉదయం 4 గంటలకు వ్యాయామంతో తన రోజును ప్రారంభించే చిరంజీవి నిబద్ధత చూసి మా చిత్రబృందం ఆశ్చర్యపోయింది. అత్యంత కఠినమైన యాక్షన్ సన్నివేశాలను షూట్ చేయడం కోసం 12 గంటలు పట్టింది. వర్షంలో ఉండే ఈ సన్నివేశాన్ని చిరు ఎంతో కష్టపడి పూర్తి చేశారు. అందుకే ఆయన మెగాస్టార్ అయ్యారు అని టీమ్ పోస్ట్ చేసింది.'మైసా' కోసం మునుపెన్నడూ లేనివిధంగా రష్మిక శ్రమిస్తున్నారని దర్శకుడు రవీంద్ర పుల్లె తెలిపిన విషయం తెలిసిందే. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతోన్న ఈ చిత్రంలో ఆమె.. గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం సవాలుతో కూడిన స్టంట్స్ చేసిన నటి.. తాజాగా అండర్ వాటర్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. సినిమాలో ఈ సన్నివేశం చాలా ఆసక్తిగా ఉంటుందని టీమ్ వెల్లడించింది. ఈ చిత్రం కోసం అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ కెచా ఖంపక్డీ ఆధ్వర్యంలో రష్మిక శిక్షణ పొందారు.




# నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చేసిన పెద్ది

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'పెద్ది' నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, థియేటర్ వెర్షన్ కంటే ఓటీటీలో కొన్ని సీన్స్ యాడ్ చేశారు. రన్‌టైం కారణంగా కట్ చేసిన సన్నివేశాలను, థియేటర్‌లో విడుదలైయ్యాక తొలగించిన సీన్స్‌ను కూడా ఇందులో యాడ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో అభిమానులు ఖుష్ అవుతున్నారు. తెలుగుతో పాటు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి వచ్చింది. కథేంటంటే.. విజయనగరం జిల్లాలోని కొండ కింద ఊరు అది. వందల మంది జీవనం సాగిస్తున్నా.. ప్రభుత్వ రికార్డుల్లో ఆ ఊరికి గుర్తింపు లేదు. అందుకే ఆ ఊరు అన్నా, అక్కడి నుంచి వచ్చిన మనుషులన్నా అందరికీ చిన్న చూపు. ఆ ఊళ్లో పుట్టి పెరిగిన వాడే పెద్ది (రామ్‌చరణ్). రోజూ విజయనగరం వెళ్లి కూలి పనులు చేస్తాడు. పేరుకి కూలీ అయినా క్రికెట్‌లో మాత్రం రాటుదేలిన ఆటగాడు. అందుకే విజయనగరం, బొబ్బిలి క్రికెట్ జట్లు వేలంలో పెద్దిని కొనేందుకు పోటీపడుతుంటాయి. ఆరు బంతులకు ఆరు సిక్సర్లు కొట్టగలిగిన మొనగాడైన పెద్దిని అంతా ఆట కూలీ అని పిలుస్తుంటారు. అలాంటి పెద్ది క్రికెట్‌ని వదిలి కుస్తీ క్రీడాకారుడిగా ఎందుకు మారాల్సి వచ్చింది? ఈ కథలో అచ్చియమ్మ (జాన్వీ కపూర్) ఎవరు?తన గ్రామం కోసం పెద్ది ఏం చేశాడు? అన్నదే సినిమా కథ.

# జన నాయగన్ విడుదలకు సిద్ధం

విజయ్ 'జన నాయగన్' కోసం అభిమానులు ఎన్నో నెలల నుంచి ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. సెన్సార్ సర్టిఫికెట్ ఆలస్యం కారణంగా నిలిచిపోయిన ఈ చిత్రం.. ఈ నెలలోనే విడుదల కావడం దాదాపు ఖాయంగానే కన్పిస్తోంది. దీనిపై కెనడా డిస్ట్రిబ్యూటర్ హింట్ ఇవ్వడంతో మరోసారి విడుదల తేదీపై చర్చ మొదలైంది. కెనడాకు చెందిన ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ యార్క్ సినిమాస్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేసింది. 'ఎట్టకేలకు మన దళపతి విజయ్ 'జన నాయగన్' సినిమాతో వెండితెరపై మెరిసేందుకు సిద్ధమయ్యారు. జులై 24 నుంచి కెనడాలో యార్క్ సినిమాస్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేస్తోంది' అంటూ ఓ పోస్టర్ పంచుకుంది. త్వరలోనే టికెట్ బుకింగ్స్ కూడా ఓపెన్ అవుతాయని తన పోస్ట్‌లో తెలిపింది. దీంతో ఈ తేదీకి రావడం దాదాపుగా ఖాయమైనట్లు తెలుస్తోంది. ఇక, దీనికి ఒక రోజు ముందుగానే భారత్‌లోనూ విడుదలయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. సెన్సార్ బోర్డు సూచించిన మార్పులకు చిత్రబృందం అంగీకరించింది. రెండు రోజుల్లో సెన్సార్ సర్టిఫికెట్ వస్తుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పనులు పూర్తికాగానే చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లకు జులై 24 విడుదలకు సిద్ధంగా ఉండాలని ఇప్పటికే సమాచారం




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma